

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 2 నవంబరు 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 253


## వైస్‌ఛాన్స్‌లరా... వైసీపీ బ్రోకరా?



- కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక నుంచి... ఎమ్మెల్సీ ఓట్ల నమోదు దాకా అన్నింటా తానై!
- ఆంధ్రా యూనివర్సిటీని వైసిపి బ్రాంచిగా మార్చేసిన ఘనుడు విసి ప్రసాదరెడ్డి
- మహనీయులు ఏలిన వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఘనాపాటీ!
- విసి జగన్నామస్మరణతో విద్యార్థుల అయోమయం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి- విశాఖపట్నం)

**విసి ప్రసాదరెడ్డి లీలలు పార్ట్ - 1**

4

చదువులతల్లి ఆంధ్రా యూనివర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసిన ఆ గంజాయిమొక్క మానై చారిత్రాత్మక విశ్వవిద్యాలయంలో విషబీజాలు నాటుతూ అపఖ్యాతి మూటగడుతోంది. వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఆ మొక్క పేరే వైస్‌చాన్స్‌లర్ పివిజిడి ప్రసాదరెడ్డి. అధికారపార్టీకి తొత్తుగా మారి విద్యాబుద్ధులు నేర్పాల్సిన యూనివర్సిటీని తప్పుడు రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు కేంద్రబిందువుగా మార్చిన ఘనుడాయన.



7

ఏపీలో క్షీణిస్తున్న

### పారిశ్రామికాభివృద్ధి

- సీఎం జగన్‌రెడ్డికి యనమల బహిరంగలేఖ




8

కాపులు దూరమవుతారని

### వైసీపీ నేతలకు భయం

- మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్



9

వెనుకబడిన వర్గాలను

### అణగదొక్కుతున్న జగన్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న




6

జగన్ రెడ్డి అరాచకపాలనపై

### తెలుగు మహిళ మాటామంతి!

- 14నుంచి గడపగడపకు వెళతాం
- తెలుగుమహిళ అధ్యక్షురాలు అనిత




10

వైఎస్సార్ కాంగ్రెస్

### ఒక డ్రామా కంపెనీ

- 31 మంది ఎంపీలటు ఉన్నా ఫలితం సున్నా
- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

# మహాపురుషుడి మైలురాళ్లు




## నందమూరివారిని వరించిన అవార్డులు

1954 - ఉత్తమ నటుడు, భారత రాష్ట్రపతి అవార్డు
1954 - నేషనల్ ఫిల్మ్ ఫేర్ అవార్డు
1960 - నేషనల్ ఫిల్మ్ ఫేర్ అవార్డు
1963 - ఉత్తమ నటుడు, భారత రాష్ట్రపతి అవార్డు
1968 - నేషనల్ ఫిల్మ్ ఫేర్ అవార్డు
1968 - పద్మశ్రీ, భారత ప్రభుత్వం
1972 - ఉత్తమ నటుడు, ఫిల్మ్ ఫేర్ సౌత్
1974 - నంది అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
1978 - డాక్టరేట్, ఆంధ్ర యూనివర్సిటీ.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## వైజాగ్‌లో ఐఐపీఈ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ 210 ఎకరాలలో 2016లో నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


అజ్ఞానాంధకారంలో
ప్రజలను ఉంచడం,
తెలివితేటలతో సమాజాన్ని
మోసం చేయడం
అధికారానికి ఆదర్శం కాదు.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు
118
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మూడున్నరేళ్లలో
ఒక్క బ్యాంకు కూడా
ఏర్పాటు చేయలేదు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# వైస్‌ఛాన్స్‌లరా... వైసిపి బ్రోకరా?

విసి ప్రసాదరెడ్డి లీలలు పార్ట్ - 1



యూనివర్సిటీలో విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన విసి ప్రసాదరెడ్డి (ఫైల్ ఫొటో)

- కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక నుంచి... ఎమ్మెల్సీ ఓట్ల నమోదు దాకా అన్నింటా తానై!
- ఆంధ్రా యూనివర్సిటీని వైసిపి బ్రాంచిగా మార్చేసిన ఘనుడు విసి ప్రసాదరెడ్డి
- మహనీయులు ఏలిన వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఘనాపాటీ!
- విసి జగన్నామస్మరణతో విద్యార్థుల అయోమయం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

భారతదేశ స్వాతంత్రోద్యమానికి ఊపిరిలూది ఎందరో మహనీయులకు స్ఫూర్తిగా నిలచిన తులసీవనం లాంటి ఆంధ్రా యూనివర్సిటీ వాతావరణాన్ని ఓ గంజాయి మొక్క ఏడాదిన్నర కాలంగా పూర్తి కలుషితం చేస్తోంది. చదువులతల్లి ఆంధ్రా యూనివర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసిన ఆ గంజాయిమొక్క మానై చారిత్రాత్మక విశ్వవిద్యాలయంలో విషబీజాలు నాటుతూ అపఖ్యాతి మూటగడుతోంది. వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఆ మొక్క పేరే వైస్ చాన్స్‌లర్ పివిజిడి ప్రసాదరెడ్డి. అధికారపార్టీకి తొత్తుగా మారి విద్యాబుద్దులు నేర్పాల్సిన యూనివర్సిటీని తప్పుడు రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు కేంద్రబిందువుగా మార్చిన ఘనుడాయన. రాజకీయాలకు అతీతంగా భావిభారత పౌరులను తయారుచేసే పవిత్రయజ్ఞాన్ని అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించాల్సిన విసి ప్రసాదరెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పదవికి, అచార్య అనే పదానికే కళంకం తెస్తున్నారు. ఆంధ్రావర్సిటీ చిహ్నంలో ఉన్న తేజస్వినావధీతమస్తు అనే వాక్యానికి "నీ దివ్యమైన కాంతితో మా జ్ఞానాన్ని పెంపొందించు" అని అర్థం. ఈ పదానికి ప్రసాదరెడ్డి మార్చివేసి నీ దివ్యమైన కాంతితో మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించు అనే నినాదంతో విద్యార్థుల్లో విషబీజాలు నాటుతున్నారు. జగన్ చేత నియమితులైన ప్రసాదరెడ్డి జగన్ కోసమే పనిచేస్తూ యూనవర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసి భ్రష్టుపట్టిస్తున్నారు. జగన్ రెడ్డి తొత్తుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆంధ్రా యూనివర్సిటీని అన్ని విధాలా భ్రష్టుపట్టించిన ప్రసాదరెడ్డి నిర్వాకాన్ని మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

## మహనీయులు ఏలిన గడ్డ ఆంధ్రావర్సిటీ

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, సర్ కట్టమంచి రామలింగారెడ్డి, లంకపల్లి బుల్లయ్య, జస్టిస్ ఆవుల సాంబశివరావు వంటి ఎందరో మహనీయులు ఉపకులపతులుగా వ్యవహరించిన భారతదేశ ప్రాచీన విశ్వవిద్యాలయాల్లో పేరెన్నికగన్నది విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం. నోబెల్ బహుమతి గ్రహీత, ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్, ఆచార్య బి ఆర్ రావు, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, భారత మాజీరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, మిజోరాం ప్రస్తుత గవర్నర్ కంభంపాటి రామ్మోహన్‌రావు వంటి ఎందరో మేధావులను దేశానికి అందించిన చారిత్రక నేపథ్యం గల ప్రఖ్యాత విశ్వవిద్యాలయమే ఆంధ్ర విశ్వవిద్యాలయం. స్వాతంత్ర్యానికి పూర్వం 1926లో ఆవిర్భవించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి విడివడి1954లో రాయలసీమ జిల్లాల కళాశాలతో తిరుపతి కేంద్రంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పడింది. 1967లో ఆంధ్రా యూనవర్సిటీ ఒక పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాన్ని గుంటూరులో ఏర్పాటు చేయగా, 1976లో నాగార్జున విశ్వవిద్యాలయంగా అవతరించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ చిహ్నాన్ని కట్టమంచి రామలింగారెడ్డి(సిఆర్‌రెడ్డి) ఉపకులపతిగా ఉన్న సమయంలో కౌతా రామ మోహనశాస్త్రి రూపకల్పన చేశాడు.

## వర్సిటీ స్వరూపాన్నే మార్చేసిన ఘనుడు

విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపకులు భావి భారత దేశానికి పదనిర్దేశకులు. రాజకీయాలకు అతీతంగా విద్యావేత్తలను తయారుచేయడం వారి వృత్తి ధర్మం. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన వారు రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారుచేయాల్సిన గురుతరమైన బాధ్యత వారిపై ఉంటుంది. అందుకే ఒక ప్రత్యేక చట్టం ద్వారా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి హెూదా కల్పించారు. విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని కాపాడవల్సిన గురుతర బాధ్యతను విస్మరించిన ప్రస్తుత విసి ప్రసాదరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతగా మారి విశ్వవిద్యాలయ స్వరూపాన్నే మార్చేశారు. రెండేళ్ల క్రితం విసిగా బాధ్యతలు చేపట్టిన పివిజిడి ప్రసాద్‌రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం విశ్వ విద్యాలయ పేరుప్రతిష్టలను మసకబారేలా వ్యవహరి స్తున్నారు. అధికారపార్టీలో తమప్రాబల్యం కోసం బరితెగించి వర్సిటీ వేదికగా రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 16 నెలలు చిప్పకూడు తిన్న ఆర్థిక నేరగాడు విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకలను సిగ్గూ,లజ్జా వదిలేసి ఎ.యు సెనేట్ హాల్లో అధికారి కంగా నిర్వహించడం ప్రసాదరెడ్డి బరితెగింపునకు నిదర్శనం. అధికారపార్టీ కార్యక్రమాలను విజయ వంతం చేసే బాధ్యతను తానే తలకెత్తుకోవడం, వైసిపి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా యూనివర్సిటీ యంత్రాంగంలో తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారు. కోవిడ్ సమయంలో నాన్ టీచింగ్ ఉద్యోగులతో వైయస్సార్సీపి అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వర్సిటీ ప్రతిష్టను మసకబార్చారు.

## కులరాజకీయాలకు తెరలేపిన ప్రసాదరెడ్డి

ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్రలో ఏ ఉపకులపతి చేయని విధంగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఈసి నిబంధనలు, సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పనిచేస్తూ సర్వీసు రూల్స్‌ను అతిక్రమించి ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం - 1991ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. స్థానిక జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హెూటల్ గ్రీన్ పార్క్ లో 'రెడ్డి' కుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, ప్రతిపక్ష పార్టీలను ఓడించాలని ప్రచారం చేశారు. ఈయన ప్రవర్తనపై విచారణ చేయాలని ఏకంగా ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చాయంటే ప్రసాదరెడ్డి ఏస్థాయికి దిగజారాడో అర్థమవుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి 2008వ సంవత్సరం నుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా మూడు సంవత్సరాల పాటు పనిచేసి యూనివర్సిటీ చట్టంలోని లొసుగులను అవపోసన పట్టారు. సర్వీసులో సీనియర్ ఆచార్యునికి మాత్రమే అవకాశం ఉన్న యూనివర్సిటీ రెక్టార్ పదవిని ఆనాడు అందరికన్నా జూనియర్ అయినప్పటికీ చాకచక్యంగా చేజిక్కించుకొని విశ్వవిద్యాలయంలో అడ్డగోలుగా వ్యవహారాలకు తెరలేపారు. వర్సిటీ ముద్రణాలయంలో కోట్లాది రూపాయలు కుంభకోణాలకు పాల్పడ్డా డని అప్పట్లో పత్రికల్లో పతాక శీర్షికల్లో వార్తలువచ్చాయంటే ప్రసాద్‌రెడ్డి నీచచరిత్ర ఎంతఘనమైనదో అర్థంచేసుకోవచ్చు. క్రమశిక్షణకు మారుపేరైన ఆచార్య సింహాద్రి ఉపకులపతిగా ఉన్న సమయంలో

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# వైస్‌ఛాన్స్‌లరా... వైసిపి బ్రోకరా?



విశ్వవిద్యాలయానికి క్లాసులకు సమయానికి హాజరు కాకుండా గోడదూకి వర్సిటీలోకి ప్రవేశించి చర్యలనుంచి తప్పించుకున్న చరిత్ర ఈయనది.

**ఆదినుంచి వైసిపి తొత్తుగానే...!**

2014 ఎన్నికల సమయంలో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తూనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎలక్షన్ సర్వే లు నిర్వహించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లోనే నాయకులతో రాజకీయ సమావేశాలు నిర్వహించారు. అప్పట్లోనే విజయసాయిరెడ్డి అండదండలతో అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పిస్తానని కోట్లాది రూపాయల నిధులు వసూలు చేశారని ప్రచారం జరిగింది. సోషల్ సర్వేలపై ఏమాత్రం అవగాహన లేని కంప్యూటర్ ఇంజనీరింగ్ ఆచార్యుడు ఎలక్షన్ సర్వేలు చేయడమేంటని వర్సిటీలోని సీనియర్ అధ్యాపకులు ముక్కున వేలేసుకున్నారు. అప్పట్లో విశాఖ పార్లమెంటుస్థానం నుండి ఎంపీగా పోటీ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మను గెలిపిస్తానంటూ నగర పార్టీ అధ్యక్షుడు మల్లా విజయప్రసాద్ తో కలిసి ఎన్నికల క్యాంపెయిన్ పేరుతో కోట్లాది రూపాయలు కొట్టేసి ఆమెను నట్టేటముంచారు. ఈ విషయమై వైసిపి అధినేత జగన్ కు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎఫ్.ఎ.సి ఉప కులపతిగా ఆంధ్ర యూనివర్సిటీకి నియమితులయ్యారు. ఎఫ్ఎసిగా ఏడాదిన్నర పనిచేసి గత ఏడాది నవంబర్‌లో ఎ2 విజయసాయిరెడ్డి అండ దండలతో మళ్లీ పూర్తిస్థాయి ఉపకులపతిగా నియ మితులయ్యారు. విజయసాయిరెడ్డికి అత్యంత సన్నిహి తుడిగా ప్రచారం కావడంతో చోటా మోటా రాజకీయ నాయకులు ఏయూకి క్యూ కట్టడం పరిపాటిగా మారింది. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దాదాపు 25మంది కార్పొరేట్ అభ్యర్థులవద్ద నుంచి 50లక్షల నుంచి కోటి రూపాయల వసూలుచేసి టిక్కెట్లు ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. విద్యాసంబం ధమైన విషయాల్లో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థిసంఘనేతలు, ఉద్యోగులకు అపాయింట్మెంట్ ఇవ్వని ప్రసాదరెడ్డి వర్సిటీ సమస్యలను గాలికొదిలి తన అధికారిక చాంబర్లో ఎప్పుడు రాజకీయ సమావేశాలే నిర్వహిస్తుంటారు. ఈయన జోక్యం భరించలేక విజయసాయిరెడ్డి ఆఫీసులోనే ఒక సీని యర్ వైయస్సార్సీపీ నాయకుడు నీకేంటి సంబంధ మంటూ ప్రసాద్ రెడ్డిని అసభ్య పదజాలంతో బండ బూతులు తిట్టి కొట్టబోయాడన్న వార్తలు హల్ చల్ చేశాయి. కడుపుమండి మాట్లాడిన ఆ నేతపై లేని పోనివి బనాయించి ఏకంగా పార్టీ నుండి బహిష్కరిం ప చేశాడంటే ప్రసాదరెడ్డి ఎంతటి చాణుక్యుడో అర్థంచేసుకోవచ్చు.




## చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలుకుదాం

**మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

నందిగామ (చైతన్యరథం), నవంబర్ 1: ఈనెల 4వతేదీన నందిగామ నియోజకవర్గంలో పర్యటించ నున్న తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఘన స్వాగతం పలకాలని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కంచికచర్ల, వీరులపాడు మండల తెదేపా నేతలు, మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో పర్యట న రూట్ మ్యాప్ పను పరిశీలించిన దేవినేని ఉమా మహేశ్వరరావు పాల్గొన్న మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ... అధినేత రాకకు ఎటు వంటి అంతరాయాలు లేకుండా చూడాలని కోరారు. నిర్ణీత సమయానికి ముందుగానే నందిగామ నగర పంచాయతీ పరిధిలో గల కెవిఎంఆర్ హాస్పిటల్ వద్దకు చేరుకొని నారా చంద్రబాబునాయుడికి స్వాగ తం పలకాలని కోరారు. నందిగామ గాంధీ సెంటర్లో గంటకు పైగా అధినేత ప్రసంగం ఉంటుందని తెలి పారు. నందిగామ గడ్డ.. తెలుగుదేశం అడ్డా అని మరొకసారి నిరూపించాలని దేవినేని ఉమ పిలుపు నిచ్చారు.

# అమరజీవికి చంద్రబాబు, లోకేష్ నివాళి

## టీడీపీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం





హైదరాబాదు, అమరావతి, నవంబరు 1(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు నివాళులు అర్పించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ 1953కు ముందు మనం అందరం మద్రాస్ లో కలిసి ఉండేవాళ్లమన్నారు. మనల్ని మదరాసీలు అని పిలిచేవారని చెప్పారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్నారు. పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షతో అప్పటి ప్రభుత్వం దిగివచ్చినట్లు తెలిపారు. అనంతరం 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసే క్రమంలో తెలంగాణ, ఆంధ్రను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారని వివరించారు. అప్పుడు రాజధానిని కర్నూలు నుంచి హైదరాబాదుకు తరలించారని చెప్పారు. 2014 తర్వాత ఆంధ్ర, తెలంగాణ విడిపోయాయని, భౌగోళికంగా ఒక రాష్ట్రంలో ఇన్ని మార్పులు జరగడం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే జరిగినట్లు వివరించారు.

మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రం ఏర్పడటానికి పొట్టి శ్రీరాములు తన ప్రాణాన్ని సైతం త్యాగం చేశారన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో ఆ రోజు పొట్టి శ్రీరాములు పనిచేశారని, హైదరాబాద్ అభివృద్ధిలోనూ ఆంధ్ర ప్రజల పాత్ర విశేషమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# జగన్‌రెడ్డి అరాచకపాలనపై తెలుగు మహిళ మాటామంతీ!

## 14నుంచి గడపగడపకు వెళతాం

## తెలుగుమహిళ అధ్యక్షురాలు అనిత

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 1: జగన్ రెడ్డి అరాచక పాలనపై టీడీపీ తెలుగు మహిళా విభాగం సమరశంఖం పూరించింది. జగన్ రెడ్డి మోసకారి సంక్షేమం, పాలనా వైఫల్యాలపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో చైతన్యం కలిగించాలని నిర్ణయించింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో తెలుగుమహిళ ముఖ్యనేతల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ సభ్యులు , పార్లమెంటు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు "తెలుగు మహిళ మాటామంతీ" పేరుతో ఓ కార్యక్రమాన్ని రూపొందించామని వంగలపూడి అనిత ఈ




సందర్భంగా తెలిపారు. ఈ నెల 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 25 నియోజకవర్గాల్లో మాటమంతీ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మూడున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. నిత్యావసర ధరల పెరుగుదల, అప్పులు భారం, పన్నుల మోత, మహిళలపై వరుస దాడులు, అత్యాచారాలు, మద్యపాన నిషేదంపై మాట తప్పి మడమ తిప్పడం వంటి జగన్ రెడ్డి పాలనా వైఫల్యాలను మాటామంతీ ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లి, వారిలో చైతన్యం కలిగించడమే కార్యక్రమం ముఖ్యోద్దేశమని అనిత పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్ఆర్ డి విభాగం ఛైర్మన్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ...పాలకుల తలరాతలు మార్చడం మహిళలవల్లే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న అరాచక పాలనపై యావత్ మహిళాలోకాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత తెలుగుమహిళలపై ఉందన్నారు. గత 40ఏళ్లలో రాష్ట్రప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారనే నిత్యం కుటుంబాన్ని నడిపే మహిళలకే బాగా తెలుస్తుందన్నారు. రాష్ట్రం ప్రగతిపథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే ఏకైక మార్గమని, ఇందుకోసం తెలుగుమహిళలంతా శ్రమించాలని రామాంజనేయులు కోరారు. కార్యక్రమంలో హెచ్ఆర్ డి విభాగం సభ్యుడు ఎస్ పి సాహెబ్ పాల్గొన్నారు.





# అమరావతి రైతుల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

## పాదయాత్ర పునఃప్రారంభంపై త్వరలో నిర్ణయం

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 1: అమరావతి రైతుల పాదయాత్ర అనుమతులు రద్దుచేయాలంటూ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పాదయాత్రలో 600మంది రైతులు పాల్గొనవచ్చిన తెలిపారు. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఐడీ కార్డులు ఉన్నవారే పాదయాత్రలో పాల్గొనాలని అంటూ కార్డులేని రైతులకు వెంటనే ఐడీ కార్డులు ఇవ్వాలని పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చింది. పాదయాత్రకు సంఘీభావం తెలిపేవారు ఏ రూపంలోనైనా తెలపవచ్చని తెలిపింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉండాలని తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. రైతులు తిరిగి పాదయాత్ర ప్రారంభించుకోవచ్చని హైకోర్టు సూచించింది. ఎంతమందైనా సంఘీభావం తెలపొచ్చని పేర్కొంది. పాదయాత్ర చేసేందుకు హైకోర్టు హక్కు కల్పించిందని హైకోర్టు న్యాయవాది లక్ష్మీనారాయణ తెలిపారు.



రైతులు ఇచ్చిన భూముల్లోనే సచివాలయం, హైకోర్టు కట్టుకున్నామన్న న్యాయవాది..పొలం, స్థలం ఉన్నవారే అమరావతి కోసం పోరాడాలా అని ప్రశ్నించారు. గోబ్యాక్ నినాదాలతో అమరావతి రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. పాదయాత్రను ప్రశాంతంగా, ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా చేస్తున్నామని అమరావతి రైతులు తెలిపారు. పాదయాత్రపై కొందరు రాళ్లు, చెప్పులు వేయిస్తున్నారని మండిపడ్డారు. వీలు చూసుకుని మళ్లీ పాదయాత్ర ప్రారంభిస్తారని తెలిపారు. తమకు మద్దతు పెరుగుతుండటంతో తట్టుకోలేకపోతున్నారని.. ఎవరిపైనా లేని ఆంక్షలు మాపై ఎందుకు అని అమరావతి రైతులు ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు పరిశీలించి తదుపరి పాదయాత్రపై నిర్ణయం తీసుకుంటామని అమరావతి రైతులు స్పష్టం చేశారు.

# ఏపీలో క్షీణిస్తున్న పారిశ్రామికాభివృద్ధి

- విద్వేష, వికృత, విధ్వంసకర ప్రభుత్వ విధానాలు
- ఏపీకి రావడానికి భయపడుతున్న పెట్టుబడిదారులు
- ఇతర రాష్ట్రాలకు తరలిన రూ.17లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు తరలివెళ్లడంతో కోల్పోతున్న ఉద్యోగ అవకాశాలు
- నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్న యువత
- మెరుగైన పారిశ్రామిక విధానాలకు చర్యలు తీసుకోవాలి
- సీఎం జగన్‌రెడ్డికి యనమల బహిరంగలేఖ



అమరావతి, నవంబరు 1 (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి విషయంలో అత్యంత కీలకమైన పారిశ్రామిక రంగం గత మూడున్నరేళ్లుగా అధోగతి పాలైందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలిలో ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు ఆవేదన వ్యక్తం చేశారు. మైనస్ గ్రోత్, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సున్నా పెట్టుబడులతో బడుగుల సంక్షేమం సంక్షోభంలో చిక్కుకుందని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. ఆయన ప్రకటన యథాతథంగా... టీడీపీ హయాంలో పారిశ్రామిక, సేవా రంగాలు జెట్ స్పీడ్ తో పరుగులుతీశాయి. ప్రస్తుతం అన్నిరంగాలు తిరోగమనంలో నడుస్తున్నాయి. ప్రభుత్వ విద్వేష, వికృత, విధ్వంసకరమైన విధానాలతో రాష్ట్రానికి కొత్తగా ఒక్కటంటే ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు. ఉపాధి కల్పనలేదు. మరోవైపు, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఏపీలో ఏర్పాటు కావాల్సిన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. ప్రతి పనిలో నీకది-నాకిది (కమిషన్లు)కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడుతున్నారు.

### ఇతర రాష్ట్రాలకు తరలిన రూ.17లక్షల కోట్ల పెట్టుబడులు

గత మూడున్నరేళ్లలో రూ.17లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు. కియా అనుబంధ సంస్థలు చెన్నై, హైదరాబాద్ వెళ్లిపోయాయి. అదానీ డేటా సెంటర్‌రద్దు చేశారు. లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్ వంటి సంస్థలతో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేశారు. ప్రకాశం జిల్లాలో ఏర్పాటుకావాల్సిన ఏషియన్ పల్ప్ పేపర్ పరిశ్రమ పెట్టుబడులు ఉపసం హరించుకుంది. బీఆర్ శెట్టిసంస్థలు, సింగపూర్ స్టార్టప్ ప్రాజెక్టులు, రేణిగుంటలో రిలయన్స్ పెట్టుబడులు, వరల్డ్ బ్యాంకు రుణాలు రూ.2,100 కోట్లు, ఏషియన్ బ్యాంకు రుణాలు రూ.1,400 కోట్లు వెనక్కు వెళ్లాయి. ఒంగోలు నుంచి ఏపీపీ పేపర్ కంపెనీ, విశాఖ రుషికొండ ఐటీ సెజ్ నుంచి కంపెనీలు తరలిపోయాయి. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లో వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? సీబీఐసీ కారిడార్ పురోగతి ఏమిటి? చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏమైంది? దానివల్ల రాష్ట్రానికిగాని, యువతకు గాని ఒరిగిందేమిటి? ఇలా ఒక్కటేమిటి.. గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు రద్దుచేశారు. కేటాయించిన భూములు వెనక్కి తీసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పెట్టుబడులు, పరిశ్రమలు ఏపీకి దూరం కావడమే కాకుండా రాష్ట్ర యువత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కోల్పోయింది. దేశవ్యాప్తంగా కనీసం పత్రికా స్వేచ్ఛ కూడా లేని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు మాత్రం ఎందుకు వస్తారో ఆలోచించుకోవాలి.

### జాబ్ కేలండర్ హామీ పేపర్లకే పరిమితం

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేదు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండర్ హామీ పేపర్లకే పరిమితమైంది. విద్యాధికులైన యువత ఉద్యోగాల్లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆర్థిక స్థితిగతులు తలకిందులవుతు న్నాయి. ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ నవోదయం, వైఎస్సార్-జగనన్న బడుగు వికాసం, 2020-23 నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చింది. కానీ, ప్రోత్సాహకాలకు మాత్రం ఎలాంటి నిధులివ్వకుండా నీరుగార్చారు. దావోస్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కమిటీ వెళ్లినప్పటికీ పైసా పెట్టుబడి వచ్చినట్లు ఎక్కడా ఎవరూ చెప్పలేదు.

2021-22లో ఎస్సీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద రూ.24.40 కోట్లు, బీసి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలుగా రూ.101 కోట్లు, జనరల్ కేటగిరీ వారికి రూ.191కోట్లు మాత్రమే ఖర్చు చేయడమంటే ఏ స్థాయిలో పారిశ్రామిక వేత్తలను నిర్వీర్యం చేస్తున్నారో అర్థమవుతోంది. ఇలాంటి ప్రోత్సాహకాలు బడుగు బలహీనవర్గాల పారిశ్రామిక వేత్తలను ఎదగనీయకుండా చేయడమే. బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వయం ఉపాధిని పూర్తిగా అటకెక్కించారు. టీడీపీ హయాంలో ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను గుర్తించి వాటిపైనే పూర్తిగా దృష్టిపెట్టి జీఎస్డీపీ పెంపునకు కృషిచేశాం.ఫలితంగా నాలుగేళ్లు డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైంది. గత మూడున్నరేళ్లపాలనలో గ్రోత్ఇంజన్లన్నీ రివర్స్‌లో నడుస్తున్నాయి. హార్టీకల్చర్(-8శాతం), లైవ్‌స్టాక్(-6.5శాతం),మత్స్య ఆక్వారంగం(-14శాతం), మొత్తం అగ్రికల్చర్ సెక్టార్(-4.8శాతం), తయారీరంగం(-5.4శాతం), నిర్మాణరంగం(-2.6శాతం), పారిశ్రామిక రంగం (1.4శాతం), ట్రేడ్ అండ్ రెస్టారెంట్ (-4శాతం), సేవారంగం(-1.7శాతం) ఓవరాల్ జీఎస్డీ పీగ్రోత్(-1.8)గా నమోదయింది.చంద్రబాబు హయాంలో తలసరి ఆదాయం రెండంకెల్లో ఉంటే, గత మూడున్నర సంవత్సరాలుగా సింగిల్ డిజిట్‌కు పరిమితమైంది.

### పెట్టుబడుల ఆకర్షణలో 13వ స్థానానికి దిగజారింది

ఈమూడేళ్ళలో విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 13వ స్థానానికి పడిపోయింది.అదే 2018-19లో తెలుగుదేశం ప్రభుత్వం రూ.19,671 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణతో దేశంలోనే 3వ స్థానంలో నిలిచింది. 2019 అక్టోబరు-2021 జూన్ మధ్యలో తమిళనాడు రూ.30వేల కోట్లు, కర్ణాటక రూ.1.49లక్షల కోట్లు, తెలంగాణ రూ.17,709 కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించగా,2019 అక్టోబర్-2021 జూన్ మధ్యలో ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిన పెట్టుబడులు రూ.2,577 కోట్లు మాత్రమే. 2018-19లో జీవీఏ లెక్కల ప్రకారం ఏపీ పారిశ్రామికవృద్ధి రేటు 10.24 శాతం కాగా, 2020-21లో పారిశ్రామిక రంగం వృద్ధిరేటు -3.26శాతం నమోదైంది. 2019 అక్టోబర్ - 2020 డిసెంబర్ మధ్య ఏపీకి కేవలం రూ.1975 కోట్ల ఎఫ్డీఐలు వచ్చాయి. ఇది దేశవ్యాప్తంగా వచ్చిన ఎఫ్డీఐలలో కేవలం 0.32శాతం మాత్రమే.

రాష్ట్రంలో వనరులు,పరిశ్రమల ఏర్పాటులో మనం కల్పించే సౌలభ్యాలను, ప్రోత్సాహకాలను, ప్రాజెక్టులను నాయకుడి చిత్తశుద్ధి, సమర్ధత ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటుకు సుముఖత చూపిస్తారు. పారిశ్రామికాంధ్ర ఆవిష్కారానికి చంద్రబాబునాయుడు ఐదేళ్ళ అన్ని విధాలా అవిరళ కృషిచేశారు. అందుకే పెట్టుబడిదారులు బారులుతీరారు. ఆటోమొబైయిల్ రంగంలో ఇసుజు, కియా మోటార్, అపోలో టైర్లు, అశోక్ లేలాండ్, భారత్ పోర్డ్, హీరో గ్రూపు రాగా, సెల్ ఫోన్ తయారీ రంగంలో ఫాక్స్ కాన్, సెల్‌కాన్, ఫ్లెక్స్ ట్రానిక్స్, డిక్సన్, రిలయన్స్, టీసీయల్, ఓల్టాస్ వంటి సంస్థలు వచ్చాయి. ఏది ఏమైనా, ఎవరు ఏమన్నా టీడీపీ ఐదేళ్ల పాలనలో పారిశ్రామికాంధ్ర ఆవిష్కారానికి కృషి జరిగింది.జగన్‌రెడ్డి అధికారంలోకిరాగానే విద్యుత్ పీపీఏలను రద్దుచేశారు. రివర్స్ టెండరింగ్ అంటూ కాంట్రాక్టు సంస్థలను వెంటబడివేధించారు. సాగునీటికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రశ్నార్థకంచేశారు.రాజధాని ఏదిఅంటే చెప్పుకోలేని దుస్థితి కల్పించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఎవరైనా ముందుకువస్తారా?.ఈ విషయాన్ని పరిశీలించి, రాష్ట్ర అభివృద్ధికి దోహద పడేలా నిర్ణయాలుతీసుకోవాలని యనమల రామకృష్ణుడు ముఖ్యమంత్రికి బహిరంగలేఖలో సూచించారు.

# కాపులు దూరమవుతారని వైసీపీ నేతలకు భయం

- బలిజల రాజంపేట స్థానాన్ని మిథున్‌రెడ్డికి ఇచ్చారు
- కాపు కార్పొరేషన్‌కు రూ.3వేల కోట్లిచ్చిన చంద్రబాబు
- కాపు నేతలను తిట్టడం మానుకోవాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్

అమరావతి, నవంబరు 1 (చైతన్యరథం): కాపు సామాజికవర్గం దూరమవుతోందనే భయం వైసీపీ నాయకులకు పట్టుకుందని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కాపు సామాజికవర్గం దూరమైతే వచ్చే ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఏంటనే డైలమాలో వైసీపీ పడింది. భయంతో, కంగారుతో మదనపడుతూ రాజమండ్రిలో వైసీపీ కాపు మంత్రులు, శాసనసభ్యులు, ఎంపీలు రాజమండ్రిలో సమావేశమయ్యారు. కాపు సామాజికవర్గానికి జగన్మోహన్ రెడ్డి చాలా చేశారని మాట్లాడారు. చేసిన పనులకు, సమావేశంలో



చెప్పినదానికి చాలా తేడా ఉంది. కాపు సామాజిక వర్గం నుంచి పవన్ కల్యాణ్ పార్టీ స్థాపించారు. ఈ విషయం జీర్ణించుకోలేక జనసేనపార్టీపై దాడి చేయడమే ప్రధానంగా పెట్టుకున్నారు. ఇంత పెద్దఎత్తున దాడులు చేస్తున్నాం, కాపు సామాజికవర్గం మనోభావాలు దెబ్బతింటున్నాయి, జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి పోటీ చేస్తే వైసీపీ పరిస్థితి ఏంటని వైసీపీ నాయకుల్లో గుబులు మొదలైంది.

## కాపు కార్పొరేషన్‌కు రూ.3వేల కోట్లు మంజూరు చేసిన చంద్రబాబు

కాపులను పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో చంద్రబాబు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు మంజూరు చేస్తూ వచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేనప్పటికి 3వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ఎంతోమంది చదువుకున్న విద్యార్థులకు కాపు కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. విదేశీవిద్య పథకం ద్వారా 12 వందల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి విదేశాలకు వెళ్లడానికి అవకాశం కల్పించారు. ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకం ద్వారా 10శాతం మందికైనా చదువుకోవడానికి విదేశాలకు పంపారా?ఇందుకు ఎమ్మెల్యేలు, మంత్రులు సమాధానం చెప్పాలి. పట్టుమని పదిమందిని కూడా విదేశాలకు పంపలేదు. కాపు కార్పొరేషన్ ద్వారా ఉన్నత విద్యకు ఎవరికీ అవకాశం కల్పించలేదు. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా అనేక మందికి స్కిల్ డెవలప్ మెంట్‌లో శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించారు.చదువుకొని ఫౌండరీ, షాపులు పెట్టుకోవాలంటే వారికి ఆర్థిక సహాయం కాపు కార్పొరేషన్ కల్పించింది. ఈ మూడున్నర సంవత్సరాల్లో ఎంతమందికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చారో తెలపాలి. ఎంతమందికి కొత్తగా ఇండస్ట్రీస్, ఫౌండేషన్స్ పెట్టుకోవడానికి అవకాశాలు కల్పించారో తెలపాలి. పెన్నన్లు, రైతు సబ్సిడీ, కాపునేస్తం ద్వారా కాపులకు నిధులు ఖర్చు చేశామనడం దుర్మార్గం. కార్పొరేషన్లకు ఈ మూడున్నర సంవత్సరాల్లో ఎంత కేటాయించారో తెలపాలి. కాపు సామాజిక వర్గం తమను బీసీల్లో చేర్చాలని అనేక ఉద్యమాలు చేసింది. వారికిన్యాయం జరగలేదని,బీసీలకు ఇబ్బంది లేకుండా ఈ సామాజికవర్గాన్ని కూడా బీసీల్లో చేర్చాలని చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. ఓబీసీల 10శాతం రిజర్వేషన్‌లో 5 శాతాన్ని కాపులకు కేటాయించాలని జీవో ఇచ్చారు. దీన్ని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలి. ఈ సామాజికవర్గ భ్రమలు తొలగిపోయాయి. పవన్ కల్యాణ్‌ను రోజూ తిట్టడం, ఆయనపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారు. ఈ సామాజికవర్గం మనోభావాలు దెబ్బతిన్నాయనే ఇంటలిజెన్స్ రిపోర్టు వైసీపీకి అందింది.ఎప్పుడో జరిగిన వంగవీటి రంగా హత్యగురించి మాట్లాడుతున్నారు.రంగా హత్య తప్పు కాదు అని చెప్పిన గౌతమ్‌రెడ్డికి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ పదవిఇచ్చారు. కోనసీమ, విశాఖ, చిత్తూరులలో కాపు సామాజికవర్గంపై అనేక కేసులు పెట్టారు.

### బలిజల రాజంపేట స్థానాన్ని మిథున్ రెడ్డికి ఇచ్చారు

రాజంపేట సీటును స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బలిజలకు ఇస్తుంటే, మిథున్ రెడ్డికి ఇచ్చారు. చెంగల్ రాయుడు మీద బాంబు దాడులు చేసింది వైసీపీ నాయకులు కాదా? భయంతో కాపులపై ప్రేమ ఒలకబోస్తున్నారన్న విషయం ప్రజలకు తెలుసు. మొట్టమొదట ఉప ముఖ్యమంత్రిని ఇచ్చింది చంద్రబాబు నాయుడే. కేవలం పదవులు ఇస్తే సరిపోదు. ఏం చేశారో చెప్పాలి. రాబోయే రోజుల్లో కూడా కాపు సామాజికవర్గానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుంది. 24 శాతం ఉన్న ఈ సామాజికవర్గాన్ని ముందుకు తీసుకెళ్లాలనే దృక్పథం చంద్రబాబుకు ఉంది. తప్పకుండా ఆ పంథాలో ప్రయత్నం చేస్తారు. కొంతమంది కాపు సామాజిక వర్గాన్ని నీచంగా మాట్లాడుతున్నారు. అది మానుకోవాలి. కాపు సామాజికవర్గంలో పుట్టి ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు. ఆ సామాజిక వర్గాన్ని తిట్టడం మానకపోతే రాబోయే రోజుల్లో అడ్రస్ గల్లంతవుతుందని బూరగడ్డ వేదవ్యాస్ హెచ్చరించారు.

# అమరావతి కేసులు మరో ధర్మాసనానికి బదిలీ!

### సుప్రీం చీఫ్ జస్టిస్ యువి లలిత్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ (చైతన్యరథం), నవంబర్ 1: అమరావతి రాజధానిపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఎపి ప్రభుత్వం వేసిన పిటిషన్ పై విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును మరో బెంచికి పంపాలని సిజె సిఫారసు చేశారు. తాను సభ్యుడిగా లేని మరో ధర్మాసనానికి పంపాలని సీజేఐ జస్టిస్ యు.యు.లలిత్ ఆదేశించారు. రాజధాని అమరావతి వ్యవహారంపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. ప్రభుత్వం, అమరావతి రైతులు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు సీజేఐ జస్టిస్ యు.యు.లలిత్ విముఖత చూపారు. అమరావతి రాజధానిగా కొనసాగించాలన్న హైకోర్టు తీర్పును.. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పుపై వెంటనే స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. సీఎం జగన్‌కు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



యూ.యూ. లలిత్ న్యాయసలహాలు ఇచ్చిన నేపథ్యంలో రాజధాని అమరావతి పిటిషన్ల విచారణకు విముఖత చూపినట్లు హైకోర్టు న్యాయవాది ఉమేశ్ చంద్ర తెలిపారు. తాను సభ్యుడిగా లేని మరో ధర్మాసనానికి పంపాలని సీజేఐ ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు. సీఆర్డీఏ చట్టం, ఇతర అంశాలకు గతం లో జస్టిస్ లలిత్ న్యాయసలహాలు ఇచ్చారని న్యాయ వాది నర్రా శ్రీనివాస్ తెలిపారు. న్యాయసలహాలు ఇచ్చారని రైతుల తరపు లాయర్లు సీజేఐకు గుర్తు చేశారని.. ఈ నేపథ్యంలో తాను సభ్యుడిగా లేని మరో ధర్మాసనానికి పంపాలని సీజేఐ ఆదేశాలిచ్చినట్లు వెల్ల డించారు. కొత్త సీజేఐ వచ్చేవరకు కొత్త బెంచ్‌పై విచారణ జరిగే అవకాశం లేదు.

# బీసీలను అణగదొక్కుతున్న జగన్‌రెడ్డి

- త్వరలో విజయవాడలో బీసీ అగ్రనేతల రౌండ్ టేబుల్ సమావేశం
- ఎంపీ సీటు బీసీలు ఎదగడానికా? కృష్ణయ్య ఎదగడానికా?
- చంద్రబాబు వల్ల కాలరెగరేస్తున్న కాపులు
- మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న



అమరావతి, నవంబరు 1 (చైతన్యరథం): సీఎం జగన్‌రెడ్డి బీసీలను అణగదొక్కుతున్నారని తెలుగు దేశంపార్టీ సీనియర్‌నేత,మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... త్వరలో బీసీ అగ్రనేతలందరం కలిసి విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశంలో వైసీపీ నేతలు బీసీల పట్ల వ్యవహరించిన తీరును ఎండగడ తాం. పూటకు ఒక పార్టీ మార్చే ఆర్.కృష్ణయ్య అలాంటి వ్యక్తిని బీసీల ప్రతినిధి అని చెప్పుకోవడానికి బీసీలు సిగ్గుపడుతున్నారు. జగన్‌రెడ్డికి, కృష్ణయ్యకు బీసీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. జగన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం పేరు రెడ్డాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తాడు. కృష్ణయ్య లాంటి వాళ్లను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో బీసీలను అణగత్రొక్కే ప్రయత్నం జరుగుతోంది. కృష్ణయ్యకు నయీం గ్యాంగుతో కూడా సంబంధాలు ఉన్నాయి. అలాంటి వ్యక్తిని బీసీల ప్రతినిధి అనడం సిగ్గుచేటు. పార్టీలకు ఊడిగం చేసే వ్యక్తులు కుల సంఘాలు పెట్టుకుని వారి ప్రతినిధులం అని చెప్పుకోవడం ఆ వర్గాలను మోసం చేయడమే అవుతుంది. జగన్‌రెడ్డికి కృష్ణయ్య భజనచేయడమే కాకుండా బీసీలందర్నీ కూడా జగన్ భజనచేయమని చెబుతున్నాడు. కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యత్వం ఇచ్చింది బీసీలు ఎదగడానికా, ఆయన ఎదగడానికా? కృష్ణయ్య మొదట టీడీపీలో, తర్వాత కేసీఆర్‌తో, అటు తర్వాత సొంతపార్టీ పెడుతున్నానని ప్రచారం చేసి ఇప్పుడు జగన్‌తో ఉన్నారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసిన కృష్ణయ్య

గత ముప్పై ఏళ్లుగా బీసీలను అడ్డంపెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసిన వ్యక్తి కృష్ణయ్య. మూడున్నరేళ్లలో 24మంది బీసీలను హత్య చేయించిన జగన్‌రెడ్డిని బీసీ ఉద్ధారకుడు అని చెప్పేందుకు కృష్ణయ్యకు ఏమాత్రం సిగ్గులేదు. వందల మంది బీసీ యువకుల పై,సామాన్యులపై దాడులుచేసి కేసులు పెట్టింది వైసీపీ ప్రభుత్వం. జగన్‌రెడ్డి కుటుంబ వైభవం బీసీల శవాల పై నిర్మించుకున్నది. జగన్‌రెడ్డి తాత రాజారెడ్డి జింకా వెంకటనరసయ్య అనే బీసీ వ్యక్తిని హత్యచేసి మంగంపేటలో బైరటీస్ గనిని కబ్జా చేశాడు. ధన గణన తప్ప బీసీ జనగణన జగన్‌రెడ్డికి పట్టడం లేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీ జనగనణ చేయాల్సిందేనని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే, దాన్ని వదిలేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. 28 సార్లు ఢిల్లీ పర్యటనలు చేసిన జగన్‌రెడ్డి ఒక్క పర్యాయం కూడా బీసీ జనగణన చేయాలని కేంద్రాన్ని అడగలేదు. నేడు బీసీ జనాభా గణనీయంగా పెరిగినా ఆ లెక్కలు లేక అనేక ప్రభుత్వ పథకాలలో బీసీలు ప్రాధాన్యం కోల్పోతున్నారు.

## బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ

మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేశారు. ఆ తర్వాత చంద్రబాబు మరో నాలుగడుగులు ముందుకేసి బీసీ సాధికారత కోసం ఎంతో శ్రమించారు. నేడు బీసీ యువకులు విదేశాలలో ఉద్యోగాలు చేసుకుంటున్నారంటే అది చంద్రబాబు చలవే. కృష్ణయ్య బీసీలకు న్యాయం చేస్తారని తలచి తెలంగాణలో ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించారు. తెలుగుదేశం టికెట్ ఇచ్చారు. బీసీలను నిలువునా ముంచి తన స్వార్థం కోసం వెళ్లిపోయిన వ్యక్తి కృష్ణయ్య. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు దామాషా ప్రకారం పదవులు ఇస్తే, నేడు జగన్‌రెడ్డి వారి స్థానాల్లో రెడ్డిలతో నింపేశాడు. ఎస్వీ యూనివర్శిటీలో వీసీగా బీసీకి చెందిన జానకిరామయ్యకు దక్కాల్సింది ఒక రెడ్డికి కట్టబెట్టారు. టీటీడీకి సంబంధించిన మొత్తం పదవులను జగన్‌రెడ్డి తన సామాజిక వర్గంతో నింపేశారు. 2019 ఎన్నికలకు ముందు డీఎస్పీ పదవుల్లో అయిదుగురు కమ్మకులస్తులు ఉంటే 35 మంది ఉన్నారని తప్పుడు లెక్కలు ఇచ్చాడు జగన్‌రెడ్డి. నేడు నేను చెప్పే లెక్కలపై దమ్ముంటే జగన్‌రెడ్డి చర్చకు రావాలి.

## ఆర్.కృష్ణయ్య బీసీల ద్రోహి

ఆర్.కృష్ణయ్య బీసీల ద్రోహి. బీసీల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు, ఆర్ కృష్ణయ్యకు లేదు. రాష్ట్రాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా ముక్కలు చేశారు. జగన్‌రెడ్డి బీసీ వర్గాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. బీసీలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ ఒక్కటే. చంద్రబాబు ఎక్కడైనా సరే సీటుపై కూర్చునేటప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలను పిలిచి పక్కన కూర్చోబెట్టుకుంటారు. అది నాయకత్వ లక్షణం. మమ్మల్ని ఎవరు ప్రేమిస్తారో వారికే మేం జైకొడతాం. చంద్రబాబు వైపు బీసీలున్నందున బీసీలపై వైసీపీకి ప్రేమ పుట్టుకొస్తోంది. చంద్రబాబు దగ్గర నుంచి బీసీలను దూరం చేయడానికి వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. 56మందిని కార్పొరేషన్ చైర్మన్లుగా నియమించారు. వారికి కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. నిధులు లేవు. బీసీ, కాపు కార్పొరేషన్లకు ఎంతిచ్చారో చెప్పాలి. కృష్ణయ్య తన తలను జగన్ దగ్గర తాకట్టు పెట్టారు. ఆల్ ఇండియా బీసీ సంఘం అధ్యక్షుడిగా ఆయనను ఎవరూ ఎన్నుకోలేదు. తనకు తానే చెప్పుకుంటున్నారు. ఒక ఉద్యమకారుడు పార్టీలు మారడం హాస్యాస్పదం. కుల సంఘ నాయకుల్లో ఎక్కువ పార్టీలు మారిన వ్యక్తి కృష్ణయ్యే. పార్టీలు మారింది బీసీలను ఉద్ధరించడా నికా? స్వార్థ ప్రయోజనాలకా? చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే తప్ప ఈ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగదు. బీసీలకు మనుగడ ఉండాలంటే చంద్రబాబు తోనే సాధ్యం. బస్‌యాత్ర పెట్టి వైసీపీ భరతం పడతాం. టీడీపీ హయాంలో ఎన్టీ రారామారావు, చంద్రబాబు బీసీలకు ఎంతో అండగా నిలిచినట్లు బుద్ధా వెంకన్న చెప్పారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తాం

**మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

పుట్టపర్తి కొత్తచెరువు (చైతన్యరథం), నవంబర్ 1: పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన కొత్తచెరువు మండలం మిర్జాపురం గ్రామంలో పర్యటించారు.

ఎస్టీ కాలనీలోని సత్యమ్మ దేవస్థానంలో తెలుగుదేశం నాయకులుతో పాటు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన శబరిష్ కుటుంబాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. పార్టీ పరంగా తప్పక అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వారికి 5వేల రూపాయల ఆర్థికసాయం అందించారు.



అనంతరం మిర్జాపురంలోని ఎస్టీ కాలనీ నందు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నాగేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారికి ధైర్యం చెబుతూ ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా గ్రామంలో ఇటీవల మరణించిన చిన్న ఓబులేసు కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు. గ్రామంలోని ప్రజలను ఆప్యాయంగా పలక రించిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రానున్నది తెలుగు దేశం ప్రభుత్వమే అని రాష్ట్రానికి పునర్వైభవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రఘునాథరెడ్డి వెంట మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఒక డ్రామా కంపెనీ

- 31 మంది ఎంపీలు ఉన్నా ఫలితం సున్నా
- టీడీపీ హైకోర్టును అడ్డుకుంటుందనడం పచ్చి అబద్ధం
- రాజకీయంగా ఎదుర్కోండి... ప్రజల్ని బలిచేయొద్దు
- ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై బుద్ధి చెబుతాయి
- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హెచ్చరిక



ఆళ్లగడ్డ, నవంబరు 1 (చైతన్యరథం): వైసీపీ ఒక డ్రామా కంపెనీ అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎద్దేవా చేశారు. ఆళ్లగడ్డలోని తన కార్యాలయం నుంచి మంగళవారం ఆమె ఆన్ లైన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... వైసీపీకి 31 మంది ఎంపీలు ఉన్నా ఫలితం శూన్యం. వైసీపీ నాయకుల పాలనతో రాష్ట్ర పరిస్థితి ఘోరంగా, దారుణంగా తయారైంది. ఎక్కడ చూసినా అల్లకల్లోలమే. వైసీపీ నాయకులు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. వారి జీవితాలను రోడ్డుపైకి లాగి వైసీపీ నేతలు వారి ఇళ్లల్లో ఎంజాయ్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగాక ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చంద్రబాబు చూశారు. ఆయన చేసిన పరిపాలన ఏ విధంగా ఉందో అందరం చూశాం. ఒక తండ్రి తన పిల్లలను కాపాడినట్లు కాపాడారు. ఏ భారం ప్రజల మీద పడకుండా చూశారు. ఇండస్ట్రీస్ తెచ్చారు. రైతులను నిర్లక్ష్యం చేయలేదు. చంద్రబాబు ఏ ప్రాంతానికి ఏమవసరమో, ఎక్కడ ఏ అభివృద్ధి కావాలో అది చేశారు. ప్రణాళికాబద్ధంగా పరిపాలించారు. ఆ తరువాత రాష్ట్రం ఈ విధంగా అవుతుందని ఎవరూ ఊహించలేదు. వైసీపీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందనుకున్నాం. ఇలా నాశనం చేస్తుందని అనుకోలేదు. చంద్రబాబు పరిపాలనలో లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో రైతులు కొద్దో గొప్పో వ్యవసాయం చేసుకుంటున్నారంటే అది ఎన్టీఆర్, చంద్రబాబు తెచ్చిన ప్రాజెక్టుల వల్లే. ముచ్చుమర్రి, వేదవతి, హంద్రీనీవా ప్రాజెక్టుల గురించి వైసీపీ నాయకులెవరూ మాట్లాడడంలేదు.

## సీమ ప్రజలు వైసీపీకి బుద్ధి చెబుతారు

రాయలసీమ ప్రజలు త్వరలో వైసీపీ నాయకులకు బుద్ధి చెబుతారు. పక్క రాష్ట్రాలేకాదు, పక్క దేశాలు కూడా ఏపీ ప్రజలపై జాలి పడేలా పరిస్థితి తెచ్చారు. మూడు రాజధానులు కావాలని తిరుపతిలో ప్రదర్శన చేశారు. ప్రజలు మూడు రాజధానులు కోరుకుంటు న్నారనడం అర్థరహితం. రాయలసీమ న్యాయ రాజధా ని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైసీపీ నాయ కులు మాట్లాడడం సిగ్గుచేటు. తమకు ప్రత్యేక రాజ ధాని కావాలని ఏ ప్రాంతవాసులు కూడా అడగ లేదు. రాయలసీమకు నీరివ్వండి, రాయలసీమకు పరిశ్రమ లు తీసుకురండి, రాయలసీమను అభివృద్ధి చేయం డని మేమందరం కోరుకుంటున్నాం. అరాచకాలు, ఆకృత్యాలను కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలసీ అవలంబిస్తున్నారు. వైసీపీ నాయకులు బయటికి వచ్చి రాయలసీమకు హైకోర్టు చాలు అని ప్రజలు అంటు న్నారని అబద్దాలు చెబుతున్నారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి గిట్టుబాటు ధర లభించడంలేదు. నష్టపరిహారం అందించడంలేదు, వారిని ఆదుకోవడంలేదు. రాయలసీమకు హైకోర్టు ఇస్తే మేము కూడా సంతోషిస్తాం. టీడీపీ హయాంలో మాకు బెంచ్ కావాలని లాయర్లు అడిగారు. వారికి మేం మద్దతు పలికాం. చంద్రబాబు బెంచ్‌ని ప్రకటిం చారు. రాయలసీమకు హైకోర్టు ఇస్తే చాలు, ఏమీ ఇవ్వకపోయినా పర్వాలేదని ఎవరూ మాట్లాడలేదు.

## ప్రజలను విడగొట్టి సైకో పరిపాలన

ప్రజల్ని విడగొట్టి సైకో పరిపాలన చేస్తున్నారు. గతంలో చంద్రబాబు హయాంలో రైతుకు ప్రాజెక్టులు కావాలంటే రూ.11 వేల కోట్లు కేవలం ఇరిగేషన్‌కు ఖర్చు చేశారు. వైసీపీ ఈ మూడున్నర సంవత్సరాల్లో కేవలం 3 వేల కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. దీన్ని బట్టి రైతులపై ఎవరికి ప్రేముందో అర్థమౌతుంది. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి ని తీసుకొచ్చారు. కియా మోటార్స్ విషయానికొస్తే ఆ పరిశ్రమపై దాడులు చేయడంతో దానికి చెందిన 13 అనుబంధ సంస్థలు పక్క రాష్ట్రాలకు తరలిపోయా యి. పనిచేసేవారిని బెదిరించారు. చెడ్డపేరు వస్తోం దనే భయం లేదు. రాయలసీమలో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు సంబంధించిన రూ.15వేల కోట్ల విలువైన భూములు వైసీపీ అనుయాయులకు ఇవ్వాలనుకున్నా రు. అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయి ప్రాణ నష్టం జరిగితే ఇంతవరకు అతీగతీ లేదు. 60 మంది చనిపోయారు. ఆదుకునే నాథుడు లేడు. కరోనా సమ యంలో తిరుపతి ప్రభుత్వ ఆస్పత్రిలో సమయానికి ఆక్సిజన్ అందక దాదాపు 42మంది చనిపోతే ఆ కుటుంబాలను ఆదుకోలేదు. ఏ విధమైన సహాయం చేయలేదు. ఉపాధ్యాయులు, మహిళలు, రైతులు యు వత ప్రతిఒక్కరూ రోడ్డుపైకి వచ్చారు. మూడు రాజధా నుల అవసరంలేదు,పెట్టకూడదని హైకోర్టు, సుప్రీం కోర్టు ఎంత చెప్పినా పెట్టే తీరుతామని మొండి వైఖరి అవలంబిస్తున్నారు. అమరావతి రైతులుచేసే పాదయా త్రను అడ్డుకున్నారు. వారిపై చెప్పులు, బాటిళ్లు విసి రారు. అయినా భరిస్తున్నారు. రేపు బుద్ధి చెబుతారు.

## మూడు రాజధానులు ఎవరూ కోరుకోవటంలేదు

మూడు రాజధానులు ఎవరూ కోరుకోవటం లేదు. రాజధానిని మారుస్తామని పార్లమెంటులో, సుప్రీం కోర్టులో మాట్లాడండి చూద్దాం. మీరే కేసులు వేసి మీరే వెనక్కి తీసుకుంటున్నారు. ఏ ఒక్కప్రాజెక్టు పూర్తి చేయలేదు. నంద్యాలలో సీఎం వచ్చినప్పుడు అంత పెద్ద మీటింగ్ పెడితే రైతులకు సంబంధించిన సమస్యలు, ప్రాజెక్టుల, రైతుల ఇబ్బందుల గురించి, రైతు భరోసా గురించి మాట్లాడలేదు. చెప్పడానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదు. దాంతో చంద్రబాబు నాయుడును తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్‌కు భజన చేయడమే తప్ప రైతుకు ఏం చేశారు? నోరు విప్పలేకున్నారు. సీఎం అపాయింట్‌మెంట్ దొరక్క ఎమ్మెల్యేలు ఇబ్బం దులు పడుతున్నారు. వైసీపీ నాయకులూ మీ నోటిని కాస్త కంట్రోల్ చేయండి. ప్రజలకు ఏం చేశారో అది చెప్పండి.

31 మంది ఎంపీలు రాజీనామా చేసి విభజన హామీలను తేలేకున్నారు. కేంద్రంపై ఒత్తిడి తేలేకు న్నారు. నరేంద్ర మోడీని ఎదిరించలేకున్నారు. అమ రావతి శంకుస్థాపన సమయంలో మోదీ కూడా వచ్చారు. మీరెందుకు అసెంబ్లీలో ఒప్పుకొని తరవా త మాట మార్చారు. రాజధాని అమరావతి అని ప్రకటించినప్పుడు స్వాగతించి వెనక్కితగ్గారు. రాయ లసీమ రైతులు పెద్దస్థాయిలో ముందుకొచ్చి బుద్ధి చెబుతారు. రాష్ట్రాన్ని విడగొట్టి నాశనం చేస్తున్నారు. సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారు. ప్రాజెక్టులు,రైతు లకు నీరు, మహిళలకు రక్షణ, యువతకు ఉద్యో గాలు కావాలి. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై రాయల సీమ వైసీపీ నాయకులలకు బుద్ధి చెబుతామని భూమా అఖిలప్రియ హెచ్చరించారు.

### కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ

# గీత కార్మికులను అణచివేస్తున్న జగన్

- తాటిచెట్టుకి, ఈతచెట్టుకి తేడా తెలియనివారు పాలసీ రూపకర్తలు
- వీధికో మద్యం దుకాణం.. 100 కి.మీ. ఓ కల్లు దుకాణమా?
- కల్లుగీత పాలసీని వెంటనే రద్దు చేయాలి
- టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



అమరావతి, నవంబరు 1 (చైతన్యరథం): నూతన కల్లుగీత పాలసీతో గీత కార్మికులకు ఒరిగేది శూన్యమని తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మద్యం అమ్మకాలను పెంపొందించుకునేందుకు కల్లుగీత కార్మికుల ప్రయోజనాలను మంటగలిపారని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆయన ప్రకటన యథాతథంగా... ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి తోడ్పడే కల్లు అమ్మకాలను నియంత్రించేలా పాలసీ 22-27 ఉంది. తాటిచెట్టుకి, ఈతచెట్టుకి తేడా తెలియనివారు పాలసీ రూపకర్తలు. 2 లక్షల మందికి పైగా కార్మికులు కల్లుగీత గీత వృత్తిపై జీవిస్తూ ఉంటే, 95 వేల మంది మాత్రమే ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కల్లు గీశారంటూ కోవిడ్ సమయంలో పెట్టిన కేసులు కూడా ఎత్తివేయలేదు. 4 వేలకు పైగా ఉన్న కల్లు దుకాణాలను తగ్గించేందుకు కుట్ర చేయడం దుర్మార్గం. కల్లు కుండపై చేయేస్తే గీత కార్మికుల ఆగ్రహానికి గురవడం ఖాయం. కల్తీ మద్యం అమ్మే ప్రభుత్వం కల్లుపై ఆంక్షలు విధిస్తుందా? నీరా పరిశ్రమ ఏర్పాటు డిమాండ్‌పై కూడా పాలసీలో పెట్టలేదు. గీత కార్మికులను వృత్తికి దూరంచేసేలా పాలసీ ఉంది. కల్లుగీత సంఘాలు కార్మికులతో చర్చించకుండా పాలసీని ఏకపక్షంగా ఏవిధంగా ప్రకటిస్తారు? పొరుగు రాష్ట్రాల్లో గీత కార్మికులను ప్రోత్సహిస్తుంటే, ఇక్కడ అందుకు విరుద్ధంగా వారిపై కక్ష సాధింపు ధోరణి ప్రదర్శిస్తోంది. వీధికో మద్యం దుకాణానికి అనుమతిస్తూ వంద కిలోమీటర్ల పరిధిలో ఒక కల్లు దుకాణం ఉండాలనే నిబంధన ఏవిధంగా పెడతారు? తెలంగాణలో 15 శాతం మద్యం దుకాణాలను కల్లుగీత కార్మికులకు అప్పగించారు. రాష్ట్రంలో గీత కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. 'గీసేవానికే చెట్టు' అనే పథకం టీడీపీ ప్రవేశపెడితే 'దోచుకోవడానికే పాలసీ' అనే విధంగా జగన్ ప్రభుత్వం మారింది. ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికులకు రూ.10 లక్షలు పరిహారం ఇసామన దం హాస్యాస్పదం. బీమా పథకాన్ని గీత కార్మికులకు టీడీపీ ఎప్పటి నుంచో అమలు చేస్తూ వచ్చింది. మూడున్నరేళ్లలో 47 మంది గీత కార్మికులు మరణిస్తే ప్రభుత్వం 10 శాతం మందికి కూడా సాయంచేయలేదు. గీత కార్మికులకు ప్రయోజనం కలిగేలా కొత్త పాలసీ రూపొందించాలని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు.

# మంచి నిర్ణయం తీసుకున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్

### మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

అమరావతి, నవంబరు 1 (చైతన్యరథం): ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిపై విచారణ విషయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి యూయూ లలిత్ మంచి నిర్ణయం తీసుకున్నారని మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కొనియాడారు. ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై జగన్‌రెడ్డి ప్రభుత్వం సుప్రీం కోర్టులో చేసిన సవాల్‌పై మంగళవారం విచారణ ప్రారంభమైంది. దీనిని విచారించడానికి జస్టిస్ లలిత్ విముఖత వ్యక్తం చేశారు. గతంలో జస్టిస్ లలిత్ న్యాయవాదిగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డికి తన అభిప్రాయం తెలిపి నందున తాను సభ్యునిగా లేని మరో బెంచికి బదిలీ చేయాలని ఆదేశించారు.



ఈ చర్యను శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో అభి నందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌రాసిన రాజ్యాం గాన్ని గౌరవించాలని హితవు పలికారు. న్యాయస్థా నాల తీర్పులకు విలువ ఇవ్వాలన్నారు. ఏపీ రాజధాని పై హైకోర్టు ఇచ్చిన తీర్పును శషబిషలు లేకుండా అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రాంతీయ, కు ల చిచ్చులను ఏపీ ప్రజలు ఎప్పటికీ ఆమో దించ రన్నారు. రాష్ట్ర ప్రజలు మరోసారి మోసపోవ దానికి సిద్ధంగా లేరని జగన్‌రెడ్డి గుర్తుపెట్టు కోవాలని హెచ్చరించారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని అసెంబ్లీ సాక్షిగా తాను అమరావతిని రాజధానిగా బలపరిచినదానికి కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్ష లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎప్పటికైనా గెలిచేది న్యాయం, ధర్మ మేనని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని శ్రావణ్ కుమార్ హితవుపలికారు.



# రాష్ట్రంలో వైసిపి కులచిచ్చు!

### దండుపాళ్యం బ్యాచ్‌ని తలపిస్తూ చిల్లర రాజకీయాలు

### టిడిపి నేతలు కనకాచారి, గురుమూర్తి

విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 1: రాష్ట్రంలో తప్పుడు రాజకీయాల కోసం వైసిపి నేతలు కుల చిచ్చు పెడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నరేగా ఫిర్యాదుల విభాగం కమిటీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి దుయ్యబట్టారు. విజయవాడలోని జిల్లా తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రాజధాని విషయంలో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టిన జగన్ రెడ్డి, ఇప్పుడు కులాల మధ్య కూడా చిచ్చు పెట్టడం మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసిన మంత్రులు కులాల సమావేశాలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంత్రుల హోదాలో ఉండి అన్ని కులాలను సమానంగా చూడాలనే విషయం వైసిపి మంత్రులకు తెలియకపోవడం సిగ్గుచేటని అన్నారు. వైసిపి దండుపాళ్యం బ్యాచ్ కులాల పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తూ చిల్లర వేషాలు వేస్తున్నారని విమర్శించారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కాపుల సంక్షేమం కోసం 3100 కోట్లు ఖర్చు చేశామని, విదేశీ విద్యా పథకం కింద 4528 కాపువిద్యార్థులకు విమాన ప్రయాణ ఖర్చులతో కలిపి సుమారు 12 లక్షలు చొప్పున ఇచ్చి విదేశాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం కింద 1413 మంది విద్యార్థులకు ఉన్నత విద్యలో శిక్షణ కోసం 28.26 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అంతేకాకుండా కాపు యువత స్వయం ఉపాధి కోసం లక్ష రూపాయలు సబ్సిడీ లక్ష రూపాయలు బ్యాంకు రుణం మొత్తం 2 లక్షలు ఇచ్చి లక్షలాది మందికి స్వయం ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. కేంద్రం ఇచ్చిన 10% రిజర్వేషన్లలో కాపులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. వైసీపీలో ఉన్న కాపు మంత్రులు జగన్‌రెడ్డికి బానిసలుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చిల్లర వేషాలు వేస్తే రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గం వైసీపీ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని గురుమూర్తి, కనకాచారి పేర్కొన్నారు.

# ఎన్నికలు ఎంతో దూరం లేవు.. అలసత్వం వీడండి!



- చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేద్దాం
- వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు చారిత్రక అవసరం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయండి
- రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత
- యాడికి బాబు మృతదేహానికి సునీత, శ్రీరామ్ నివాళులు

అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 1: సార్వత్రిక ఎన్నికలకి ఇంకా ఎన్నో రోజులు లేవు.. సమయం దగ్గర పడుతోంది.. ఇకనుంచి నాయకులు అలసత్వం వీడి జనంలోకి విస్తృతంగా వెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలుగుదేశం పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండల నాయకులతో మంగళవారం పరిటాల సునీత తన స్వగృహంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ పురోగతిపై సునీత ఆరా తీశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి గెలుపు కోసం మనమందరం కష్టపడి పని చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓటర్ నమోదుపై యొక్క దృష్టి సారించాలని చెప్పారు మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు కూడా ఎక్కువ సమయం లేదని మనం ఇప్పటి నుంచే జనంలోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియ జేయాల్సిన అవసరం ఉందని అభిప్రా య పడ్డారు. ముఖ్యంగా చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి నాయకు లంతా సమిష్టిగా కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. రానున్న ఒకటి న్నర సంవత్సరకాలం మనకి చాలా కీలకమైనదని అది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఓటరు నమోదు ప్రక్రియలో నకిలీ ఓట్లు అలాగే టిడిపి సానుభూతి పరుల ఓట్ల తొలగింపు మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొల గించి ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి మళ్లీ నమోదు చేయించాల్సిన బాధ్యత కూడా మనమే తీసు కోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో మన ఏజెంట్లు పక్కాగా రికార్డులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలుపు చాలా కీలకమని పరిటాల సునీత అభిప్రాయపడ్డారు.

### యాడికి బాబు మృతి పట్ల సంతాపం

యాడికి మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు రూపునేని బాలాజీ చంద్రశేఖర్ చౌదరి (యాడికి బాబు) అనారోగ్యంతో మృతి చెందడంపై మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం యాడికికి వెళ్లి బాబు మృతదేహానికి నివాళులర్పించారు. యాడికి మండలంలో టీడీపీకి తిరుగులేని నాయకుడిగా ఎదిగిన బాబు.. పార్టీ కోసం ఎన్నో సేవలందించారని గుర్తు చేసుకున్నారు ఆయన లేని లోటు పార్టీకి తీరలేనిదని అభిప్రాయపడ్డారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో పాటు పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# రైతు సమస్యలపై పరిటాల సునీత పాదయాత్ర!

- రాప్తాడు నియోజకవర్గంలో వారానికి ఒకరోజు
- 3న కనగానపల్లి మండలం నుంచి శ్రీకారం
- పాదయాత్ర ద్వారా ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం
- మాజీ మంత్రి పరిటాల సునీత ప్రకటన

అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 1: గత కొన్ని రోజులుగా రైతు సమస్యలపై గళం విప్పుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత జగన్‌రెడ్డి ప్రభుత్వ కళ్లు తెరిపించేందుకు పాదయాత్రకు సిద్ధమయ్యారు. రైతు కోసం-తెలుగుదేశం నినాదంతో పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ మంత్రి సునీత చెప్పారు. ఈ పాదయాత్రలో రైతులు, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సునీత విజ్ఞప్తి చేశారు. గత నాలుగు నెలలుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా జిల్లాతో పాటు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పంటలకు అపారనష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో వేసిన పంటలతో పాటు.. బోర్లు, బావులు కింద వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయి. అయితే ఈ పంట నష్టం అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని గత కొన్ని రోజులుగా మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శిస్తూ వస్తున్నారు. పంట పొలాలను నేరుగా పరిశీలించి బాధితులకు ధైర్యం చెబుతున్నారు. అయితే పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం, కేవలం కొంతమేర మాత్రమే పంట నష్టం జరిగిందని తరచూ చెబుతుండడంపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం దీనిపై స్పందించకపోవడంతో మాజీ మంత్రి పరిటాల సునీత ఈసారి ఏకంగా పాదయాత్రకు సిద్ధమయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఈ పాదయాత్ర సాగనుంది. నవంబర్ 3న కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం కానుంది. ముత్తవకుంట్ల గ్రామం నుంచి ప్రారంభించి తల్లిమడుగుల, బాలే పాల్యం, కోనాపురం గ్రామాల మీదుగా కనగానపల్లి గ్రామం వరకు పాదయాత్ర సాగుతుంది. అక్కడ రెవెన్యూ అధికారులకు పంట నష్టంపై వినతి పత్రం ఇవ్వనున్నారు. మార్గమధ్యంలోని గ్రామాల్లో రైతులను పరామర్శిస్తూ పంట నష్టం వివరాలు తెలుసుకుంటూ పాదయాత్ర చేయనున్నట్లు మాజీ మంత్రి తెలిపారు. ఇలా ప్రతి వారం ఒక్కో మండలానికి ఒకరోజు పాదయాత్ర సాగుతుందని చెప్పారు. రాప్తాడు నియోజకవర్గంలోని పంట నష్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాల మీదుగా పాదయాత్ర ఉంటుందని సునీత పేర్కొన్నారు.



# కల్లుగీత కార్మికులను దగాచేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం

**బిసి గౌడ సాధికారిక కమిటీ కన్వీనర్లు ప్రసాద్, కిషోర్‌బాబు**



విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 1: రాష్ట్రం లో కల్లుగీత కార్మికులను ప్రభుత్వం దారుణంగా మోసగించిందని ఎన్టీఆర్ జిల్లా బి సి గౌడ సాధికారిక కన్వీనర్లు శొంఠి శివరామ ప్రసాద్‌గౌడ్, పామర్తి కిషోర్‌బాబు దుయ్యబట్టారు. విజయవాడలో జిల్లా తెలుగు దేశం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కల్లు గీత కార్మికులు గత మూడున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత నెలలో 18 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు అందచేసి నిరసన తెలిపామని అన్నారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా మూడు సమస్యలు పరిష్కరించనున్నట్లు గజిట్ విడుదల చేసిందని, ఈ గెజిట్‌లోని విషయాలు నేతి బీర కాయలోని నెయ్యి అన్నట్లు ఉందని అన్నారు. దీనిలో ముఖ్య మంది గీత కార్మికులు ప్రభుత్వాన్ని కట్ట వలసిన కిస్తీలు రద్దు చేస్తున్నట్టు చెప్పారని, అయితే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా 5 సంవత్సరాలు పాటు కిస్తీలు రద్దుచేసిన విషయం ప్రభుత్వానికి తెలియక పోవటం సిగ్గుచేటన్నారు. 2018జనవరి 1వ తేదీ జీవో ఎంఎస్ నెంబర్ 11 ద్వారా ఈ రాష్ట్రంలో నదులు కాలువలు చెరువులు కట్టలు వెంబడి ఉపాధిహామీ పథకం ద్వారా ఈత తాటి చెట్లను పెంచాలని ఆనాడే నిర్ణయం తీసు కుంటే, వైసిపి ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నట్టు గెజిట్ లో చెప్పటం హాస్య స్పదంగా ఉందని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ నిధులను 56 బిసి కులాల వారీగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు దారి మళ్ళించారని అన్నారు.

గత చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో కల్లు గీత కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి గీత కార్మికుల స్వయం ఉపాధి కోసం 105 కోట్లు ఖర్చు చేసి, గీత కార్మికుల కుటుంబాలను ఆదుకున్నా రని వారు గుర్తు చేశారు. గీత కార్మికులకు 50 సంవ త్సరాలకే పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఆదరణ పథకం ద్వారా 75వేల కుటుంబాలకు సైకిలు మరియు 10వేలు నగదు పంపిణీ చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదరణ పథకాన్ని రద్దు చేశారని మండిపడ్డారు. ఈ మూడు న్నర సంవత్సరాలలో అనేకమంది గీత కార్మికులు తాటి చెట్టుపై నుండి పడి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఈ ప్రభుత్వం పట్టించుకోపోగా, గీత కార్మికుల సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారని తెలిపారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేక తను దృష్టిలో పెట్టుకుని కంటి తుడుపు చర్యగా గెజిట్ విడుదల చేశారని మండ పడ్డారు. ప్రభుత్వం తక్షణమే తమ 18 డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రం లో గీత కార్మికులను, వారి కుటుంబాలను ఆదుకోవాలని జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని గీత కార్మికులందరూ ఏకమై జగన్‌రెడ్డి ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యూత సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వానం శ్రీనివాస్, గౌడ సాధికారిక కమిటీ నాయకులు వీరంకి కుటుంబరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, అంకెం దుర్గ అమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కాపులను వాడుకొని వదిలేసిన జగన్ రెడ్డి

**భీమిలి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు ధ్వజం**

విశాఖపట్నం(చైతన్యరథం), నవంబర్ 1: కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించింది చంద్రబాబునాయుడు... జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో కాపులను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారంలోకి వచ్చాక తీరని ద్రోహం చేశారని భీమిలి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు ధ్వజమెత్తారు. విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడు తూ... వైసిపి అధికారంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్ కు నిధులు ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించారు. టిడిపి హయాంలో కాపు విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు 30 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. కాపు కార్పొరేషన్ ద్వారా టీడీపీ హయాంలో300 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఉత్తరాంధ్రలో రెడ్ల పెత్తనమేటని రాజబాబు ప్రశ్నించారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ కాపులకు ఏమీ చేయని ప్రభుత్వానికి కాపు ప్రజాప్రతినిధులు భజన చేస్తున్నారు... ఇప్పుడు అసలు కాపు కార్పొరేషన్ కుర్చీలు కూడా లేవన్నారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు, చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్రపార్టీ కార్యదర్శి బోండా జగన్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పీ. వరాహ నరసింహ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు తోటరత్నం, జిల్లా టీఎన్టీయూసీ అధ్యక్షులు వీళ్ళ రామ్మోహన్ కుమార్, అధికార ప్రతినిధి ఎర్నాగుల జగదీష్, దాసన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

**మోటార్లకు మీటర్లు తుగ్లక్ చర్య ● టిడిపి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడ**




గన్నవరం (చైతన్యరథం), నవంబర్ 1: రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన నడుస్తోందని, అయితే న్యాయం మాత్రం రైతులపక్షానే ఉందని టిడిపి ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. బాపులపాడు మండలము బండారు గూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జుడు మాట్లాడుతూ రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర పై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని తెలిపారు. రైతుల పాదయాత్ర అడ్డుకోవడానికి ప్రభుత్వం కుంటి సాకులు వెదుకుతోందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం సాగు మీటర్ల పై వెనకడుగు వేస్తుంటే ఆంధ్రప్రదేశ్లో మాత్రం సాగు మీటర్లు బిగింపు పై ఉత్సాహం చూపిస్తుందని ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న వైయస్ జగన్ ఏ రాష్ట్రంలో అమలు చేయని వ్యవసాయ పంప్ సెట్లకు డిజిటల్ మీటర్లు అమర్చటం తుగ్లక్ చర్యగా అభివర్ణించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఎగనామం పెట్టడానికే రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులను కోలుకోలేని దెబ్బతీస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు వ్యతిరేకమని కేంద్రానికి లేఖ రాసే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని అర్జునుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, బండారుగూడెం గ్రామం పార్టీ అధ్యక్షుడు కొండేటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నువ్వుల జయరాజు, బుర్ర రాంబాబు, బేతాళ జోజి బాబు, అలుగుల అర్జున బుర్ర సాంబయ్య, పీక బాలస్వామి, బేతాళ రాంబాబు, మూడుదుడి బాబు, సత్రం శ్రీనివాసరావు పడమట శ్రీనివాసరావు, కొలుసు వెంకటేశ్వరరావు, వంగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయం
## NATIONAL NEWS

# ప్రధాని మోదీ మోర్బీ ఘటనా స్థలం సందర్శన

### ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన ప్రధాని





మోర్బీ, నవంబరు 1: గుజరాత్‌లో మచ్చు నదిపై వేలాడే వంతెన కూలిన ఘటనా స్థలాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌లు మంగళవారం సందర్శించారు. ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ప్రధాని పరామర్శించారు. ఆ తర్వాత మోర్బీ ఎస్పీ కార్యాలయంలో అధికారులతో ప్రధాని సమీక్ష జరిపారు. ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని మోదీ చెప్పారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. అహ్మదాబాద్‌లో తలపెట్టిన రోడ్‌షోను, వర్చువల్ 'పేజ్ కమిటీ సమ్మేళన్'ను ప్రధాని రద్దు చేసుకున్నారు.

కాగా, మరో వంద మృతదేహాల వరకు నది అడుగుభాగంలో బురదలో కూరుకుపోయి ఉంటాయని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిలో రెండేళ్ల చిన్నారి సహా 47మంది పిల్లలు ఉన్నారని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వంతెన కూలిన వెంటనే సహాయక బృందాలు గాలింపు ప్రారంభించినప్పటికీ చీకటిపడిపోవడం వల్ల మృతదేహాలను బయటకు తీయలేకపోయారు. సోమవారం ఉదయాన్నే గాలింపును కొనసాగించారు. వంతెన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారిలో రాజ్‌కోట్ ఎంపీ మోహన్ కుందరియా కుటుంబ సభ్యులు 12 మంది ఉన్నారు.

### బ్రిడ్జిని అటూఇటూ ఊపడంతో కుప్పకూలిన బ్రిడ్జి

ఈబ్రిడ్జి ప్రమాదానికి సంబంధించి సీసీటీవీ ఫుటేజీ విడుదలైంది. బ్రిడ్జిపై ఉన్న కొంత మంది వ్యక్తులు మధ్యభాగంలో సెల్ఫీలు తీసుకుంటూ ఆ వంతెనను అటూఇటూ ఊపడంతో అప్పటికే బరువును తట్టుకోలేకపోయిన బ్రిడ్జి కుప్పకూలిపోయింది. ఈ దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. 125 మంది బరువును మాత్రమే మోయగలిగే సామర్థ్యం ఉన్న ఈ వంతెనపైకి 500మందిని పంపారు. బరువు పెరడం, దానికి తోడు దానిని ఊపడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. మరమ్మతులు చేపట్టిన సంస్థలపై ఐపీసీ సెక్షన్ 304, 308 కింద కేసులు నమోదుచేశారు. నిర్వాహకులు మరమ్మ తులు సరిగ్గా చేయలేదని నాణ్యత పరీక్షలు కూడా చేపట్టలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.



## కారులో అక్రమంగా భారీగా ఆయుధాల తరలింపు

- 90 కిలో మీటర్లు చేజ్ చేసి పట్టుకున్న పోలీసులు
- 40 పిస్టల్స్, 36 మ్యాగజైన్‌లతో పలు ఆయుధాల స్వాధీనం
- పోలీసు కమిషనర్ హరినారాయణచారి మిశ్రా

భోపాల్, నవంబరు 1: మధ్యప్రదేశ్ రాష్ట్రం ఖర్గోన్ జిల్లాలో భారీస్థాయిలో ఆయుధాలను అక్రమంగా తరలిస్తున్న కారును పోలీసులు సోమవారం సినీమా ఫక్కీలో 90 కిలోమీటర్లు చేజ్ చేశారు. కారులో నుంచి 40పిస్టల్స్, 36 మ్యాగజైన్‌ల తోపాలు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ హరినారాయణ చారి మిశ్రా మంగళవారం చెప్పారు. ఈ ఆయుధాలు విదేశాల్లో తయారయినవని పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో మధ్యప్రదేశ్ పోలీసులు ఉదయం ఇండోర్‌లో ఆగ్రా-ముంబై జాతీయ రహదారిపై ఈ కారును చేజ్ చేశారు. నలుగురు దుండగులు కారును ఆపకుండా పోలీసుల నుంచి తప్పించుకునేందుకు చాలా వేగంగా పోనిచ్చారు. మార్గమధ్యలో ఒకచోట దుండగులు పోలీస్ వాహనాన్ని ఢీకొట్టారు. చివరికి వారు దొరక్కుండా కారును వదిలి పారిపోయారు. దీనిని హరి యాణాలో రిజిస్టర్ అయిన కారుగా గుర్తించారు.

## భారతదేశ ఉక్కు మనిషి ఇరానీ కన్నుమూత

రాంచీ, నవంబరు 1 : భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన టాటా స్టీల్ మాజీ ఎండీ పద్మభూషణ్ డాక్టర్ జంషెడ్ జె ఇరానీ(86) సోమవారం అర్థరాత్రి జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య డైసీ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇరానీ జూన్ 2011లో టాటా స్టీల్ బోర్డు నుంచి పదవీ విరమణచేశారు. 1963లో బ్రిటిష్ ఐరన్ అండ్ స్టీల్ రీసెర్చ్ అసోసియేషన్, షెఫీల్డ్‌లో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన ఆయన నాలుగు దశాబ్దాలకు పైగా టాటాలకు విశేషమైన సేవలందించారు. నాగ్‌పూర్‌లో జిజి ఇరానీ, ఖోర్షెడ్ ఇరానీలకు జూన్ 2, 1936న ఇరానీ జన్మించారు. 1956లో నాగ్‌పూర్‌లోని సైన్స్ కాలేజీ నుండి బీఎస్సీ, 1958లో నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి జియాలజీలో ఎమ్మెస్సీ పూర్తిచేశారు. యూకేలోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయానికి జేఎన్ టాటా స్కాలర్‌గా వెళ్ళారు. అక్కడ 1960లో మెటలర్జీలో మాస్టర్స్, 1963లో మెటలర్జీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

1963లో షెఫీల్డ్ లోని బ్రిటీష్ ఐరన్ అండ్ స్టీల్ రీసెర్చ్ అసోసియేషన్‌తో తన వృత్తిని ప్రారంభించారు. 1968లో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (ఇప్పుడు టాటా స్టీల్)లో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌కు



అసిస్టెంట్‌గా చేరిన ఆయన అంచెలంచలు గా ఎదిగి 1992లో టాటా స్టీల్‌కు మేనేజింగ్ డైరెక్టర్ అయ్యారు. 2001లో పదవీ విరమణ చేశారు.




## కీవ్ నగరంలో నీరు, విద్యుత్ సరఫరా పునరుద్దరణ

కీవ్: రష్యా క్షిపణి దాడులు జరిగిన ఒకరోజు తర్వాత మంగళవారం కీవ్‌లో నీరు, విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించారు. నౌకలను అనుమతించే ఒప్పందం నుండి మాస్కో వైదొలిగినప్పటికీ ఉక్రెయిన్ నుండి ధాన్యం ఎగుమతులు కొనసాగుతున్నాయి.రష్యా ఆక్రమిత దక్షిణ ఉక్రేనియన్ ప్రాంతం ఖేర్సన్ నుండి పదివేల మంది పౌరులను తరలిస్తామని రష్యా అధికారులు ప్రకటించారు. ఉక్రేనియన్ అధ్యక్ష సలహాదారు ఒలెక్సీ అరెస్టోవిచ్ మాట్లాడుతూ సోమవారం నాటి బాంబు పేలుడు రష్యన్ ఫెడరేషన్ సైన్యం మన భూభాగంపై జరిపిన అత్యంత భారీ షెల్లింగ్‌లలో ఒకటని అన్నారు. క్షిపణి దాడి అనంతరం కైవ్‌రాత్రిపూట చీకటిలో మునిగిపోయినట్లు వైమానిక వీక్షణలు చూపించాయి.రోడ్డుపై ఉన్న కార్ల నుండి మాత్రమే లైట్లు కన్పిస్తున్నాయి. సోమవారం నాటిషెల్లింగ్‌తో రాజధాని వినియోగదారుల్లో 80శాతం మందికి నీటిసరఫరా నిలచిపోగా,మూడున్నర లక్షగృహాలకు విద్యుత్తు సౌకర్యంనిలచిపోయింది.మంగళవారం కైవ్ మేయర్‌మిస్టర్ క్లిట్కో మాట్లాడుతూ కీవ్ నగరంలో ఇకపై ప్రణాళికాబద్ధమైన విద్యుత్‌కోతలు ఉంటాయని హెచ్చరించాడు. దురాక్రమణదారుడి అనాగరిక దాడులతర్వాతవిద్యుత్‌వ్యవస్థలో గణనీయమైనలోటు ఏర్పడిందని తెలిపారు

### వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి

# యుకె మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్

### సునాక్ గైర్హాజరుపై అసంతృప్తి



లండన్ :ఈజిప్టులో జరిగే COP27 వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి యుకె మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ హాజరుకానున్నారు. ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు సదస్సుకు వెళతానని, ఈ చర్యలో తన వారసుడు తన మనసు మార్చుకుని హాజరు కావాలని మంగళవారం అన్నారు. సెప్టెంబరులో ప్రధానమంత్రి పదవి నుంచి వైదొలిగిన తర్వాత జాన్సన్ స్కై న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ COP27 శిఖరాగ్ర సమావేశానికి తనను ఈజిప్షియన్లు ఆహ్వానించారని చెప్పారు. స్కాటిష్ నగరమైన గ్లాస్గోలో గత సంవత్సరం జరిగిన ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చిన తనకు వాతావరణ సదస్సుపై ప్రత్యేకమైన ఆసక్తి ఉందని, అక్కడకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ప్రపంచ ఉద్గారాలను పరిమితం చేయడానికి నిర్వహించబోయే ఆ సమావేశం అద్భుతమైన ప్రపంచ విజయంగా అభివర్ణించారు. ఇది భూగ్రహానికి భారీ మొత్తంలో మేలు చేస్తుందని చెప్పారు. తన పదవీకాలంలో అనేక కుంభకోణాల ఆరోపణల తర్వాత తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. అక్టోబర్ 25న ప్రధాన మంత్రిగా నియమితులైన రిషి సునక్ ఈజిప్టు రెడ్ సీ రిసార్ట్‌లో జరిగే శిఖరాగ్ర సమావేశంలో తాను ఉండబోనని ప్రకటించడాన్ని ఆయనఖండించారు. COP26 మంత్రి అలోక్‌శర్మ, వాతావరణశాఖ మంత్రి గ్రాహం స్టువర్ట్‌ల పదవిని తగ్గించి వారిని క్యాబినెట్‌కు హాజరుకాకుండా అడ్డుకోవడాన్ని కూడా బోరిస్ జాన్సన్ తప్పు బట్టారు. అప్పట్లో ఆర్థిక మంత్రిగా ఉన్న సునాక్ జాన్సన్ నాయకత్వానికి నిరసనగా రాజీనామా చేయడం ప్రభుత్వంలోని మరికొందరు నిష్క్రమించేలా చేసింది.

## నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్ లైన్ పేలుళ్ల వెనుక బ్రిటన్ హస్తం

### రష్యా సంచలన ఆరోపణలు

మాస్కో: నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్ లైన్‌పై దాడులకు యుకె దర్శకత్వం, సమన్వయం చేసిందని రష్యా ఆరోపించింది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బ్రిటీష్ మిలిటరీ నిపుణులు దాడికి దర్శకత్వం వహించారని తెలిపే డేటా మా గూఢచారుల వద్ద ఉంది. అంతర్జాతీయంగా కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై తీవ్రవాద దాడిలో బ్రిటన్ విధ్వంసానికి పాల్పడినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఇందుకు సంబంధించి ఎటువంటి వివరాలను అందించలేదు. కానీ పశ్చిమ దేశాలు మాస్కో సమాచారాన్ని జాగ్రత్తగా విశ్లేషించాలని కోరుతున్నాయి. యూరోపియన్ దేశాలు ఆమోదయోగ్యం కాని నిశ్శబ్దం ఉన్నప్పటికీ ఈ విశ్లేషణ చేస్తారని తాము ఆశిస్తున్నామని చెబుతున్నాయి. రష్యా కూడా తదుపరి చర్యలను పరిశీలిస్తోందని ఆయన అన్నారు. రష్యా ఆరోపణలను బ్రిటన్ తోసిపుచ్చింది. బ్రిటీష్ ప్రధాన మంత్రి రిషి సునక్ ప్రతినిధి, విదేశాంగ కార్యదర్శి జేమ్స్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ యుకెపై రష్యా ఆరోపణలు వాస్తవికతకు మరింతగా దూరంగా ఉన్నాయని తెలిపారు. యుద్ధభూమిలో రష్యా వైఫల్యాల వాస్తవికత నుండి రష్యన్ ప్రజల దృష్టి మరల్చడానికి ఈ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. సెప్టెంబరు చివరలో జరిగిన పేలుళ్లలో బాల్టిక్ సముద్రం యొక్క నేలపై ఉన్న పైప్ లైన్‌ల నుండి సహజ వాయువు విస్ఫోటం చెంది భారీ విపత్తుకు దారి తీసింది. ఇది ఇంధన సరఫరాపై భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది. రష్యా గ్యాస్‌ను జర్మనీకి తీసుకెళ్లేందుకు నిర్మించిన పైప్ లైన్‌ల పేలుళ్ల వెనుక పాశ్చాత్య దేశాల హస్తం ఉందని మాస్కో ఆరోపించింది. ఉక్రెయిన్, కొన్ని పాశ్చాత్య దేశాలు మాత్రం రష్యా చేసిన దాడులు విధ్వం సకరమైనవని పేర్కొన్నాయి.



### నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో

# రూ.వెయ్యి కోట్ల కుంభకోణం

## సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




నెల్లూరు (చైతన్యరథం), నవంబర్ 1: నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో వెయ్యికోట్లకు పైగా కుంభకోణం జరిగిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. నెల్లూరులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సివిల్ సప్లయిస్ గోడౌన్లలో ఉండాల్సిన వెయ్యి కోట్ల విలువైన బియ్యం నిల్వలు ఏమైపోయాయని ప్రశ్నించారు. ఈ భారీ కుంభకోణం వెనుక ఉన్నది మంత్రులా, ఎమెల్యేలా, అదికారులా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపి నిజాలు నిగ్గుతేల్చకపోతే కుంభకోణంలో జగనన్నకు కూడా భాగమున్నట్లేనని అన్నారు. సివిల్ సప్లయిస్ సంస్థలో మొదట 30 కోట్ల కుంభకోణమని చెప్పారని..అది ఇప్పుడు వెయ్యి కోట్లకు దాటేసినట్లు సమాచారం ఉందని సోమిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం మిల్లర్లకు ధాన్యం సరఫరా చేస్తే దబ్బు చెల్లించి ఉత్పత్తి చేసిన బియ్యాన్ని గోదాముల్లో స్టాక్ చేయాలి..కానీ గోదాముల్లో బియ్యం స్టాక్ కనిపించడం లేదన్నారు. ఇన్ని వందల కోట్ల అవినీతి చేసే దమ్ము, ధైర్యం అధికారులకు లేవు...దీని వెనుక అధికారపార్టీ పెద్దలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కుంభకోణాన్ని నిగ్గుతేల్చకపోతే రైతులు దారుణంగా నష్టపోయే ప్రమాదముందని అన్నారు. అమరావతి ప్యాలెస్ లో కూర్చుని జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ఈ మూడేళ్లలో 1.36 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని, ధాన్యం కొనుగోలుకు రూ.53 వేల కోట్లు ఖర్చుచేశామని ఉపన్యాసాలు ఇస్తున్నారు. పేపర్లలో కోట్లకు కోట్లు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇక్కడేమో రైతులకు ఆర్నెల్లుగా నగదు చెల్లించకపోవడం దారుణమన్నారు. విత్తనాల నుంచి ఎరువుల వరకు అప్పులు తెచ్చుకున్న రైతులు వాటిని చెల్లించే దారి లేక ఆందోళన చెందుతుంటే సీఎం ఉపన్యాసాలకు పరిమితమవుతున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు. రైతుల ఆత్మహత్యల్లో జాతీయ స్థాయిలో మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానం..కనీస మద్దతు ధర ఇప్పించకపోవడంలో ప్రథమ స్థానం...ఇవి మూడేళ్లలో జగనన్న ప్రభుత్వం సాధించిన ఘనతలని అన్నారు. ఆర్నెళ్లుగా రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించకుంటే వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏపీలో ధాన్యం డబ్బుల చెల్లింపుల విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 01: కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు తప్పకుండా నమోదు చేయించుకుని టిడిపికి సహకరించాలని కళ్యాణదుర్గం టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి కోరారు. పట్టణంలోని జోతిర్మయి, లిటిల్ రోజస్ విద్యా సంస్థలలో పని చేస్తున్న పట్టపద్రులను కలిసి వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకు సహకరించాలని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా టీడీపీ బలపరుస్తున్న అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుకార్యదర్శి అమిలినేనిలక్ష్మీ నారాయణ, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వై పి రమేష్,మాజీ మార్కెట్ యార్డ్ చెర్మెన్ పాపంపల్లి రామాంజనేయులు, వై స్ చెర్మెన్ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ ప్రధానకార్యదర్శి సత్తి, సర్పంచ్ లాల్ కృష్ణ, ఉప సర్పంచ్ శర్మస్ వలి, గొర్ల గోవిందప్ప,హనుమంతరెడ్డి,ఉటంకి రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



నెల్లూరు (చైతన్యరథం), నవంబర్ 1: రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత పొట్టి శ్రీరాములు భావితరాలకు ఒక స్ఫూర్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన త్యాగం మరువలేనిదని వక్తలు కొనియాడారు. పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన త్యాగానికి గుర్తుగా త్యాగాలకు గుర్తుగా ఆయన విగ్రహాన్ని దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ ఆవరణలో ఏర్పాటు చేసేలా అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్య వైశ్య ప్రముఖులు కొండ ప్రవీణ్, దర్శి హరికృష్ణ, భావన సురేష్, కోట మధు, రాజా హజరత్, శేషగిరిరావు, దగ్గుబాటి మురళీకృష్ణ, బిల్లుపాటి రవి, మీరా, ఎంసీ సుబ్రహ్మణ్యం, వడమాల రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చింతమనేని ఆధ్వర్యంలో

# బాదుడే బాదుడు

- చింతమనేని ప్రభాకర్ మండిపాటు



దెందులూరు (చైతన్యరథం) అక్టోబర్ 01: జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్-డీజిల్, కరెంట్, ఆర్టీసీ చార్జీలు పెంపును నిరసిస్తూ ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాష్ట్రాన్ని సీఎం జగన్ అప్పులుపాలు చేసి తన జేబులు నింపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, మాజీ సర్పంచ్ కుంచర్ల పాటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మూడున్నరేళ్లలో జగన్‌రెడ్డి సాధించింది శూన్యం : జయమంగళ



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 01: రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం గుమ్మళ్లపాడు గ్రామములో నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జయమంగళ వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొల్లేరు గ్రామాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే సీసీ రోడ్లు , ప్రధాన రహ దారులు వేసింది టిడిపి ప్రభుత్వమే. ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో అనేక పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడం జరిగిందన్నారు. సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ పథకాలతో హాస్పిటల్స్‌కి ఖర్చైన బిల్స్‌కి సహాయ నిధితో అనేక కోట్లు ఇచ్చాము అని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క కొల్లేరు గ్రామానికైనా ఎంత అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. టిడిపి హయాంలోనే మత్స్యకారులకు 50 ఏళ్లకు పెన్షన్ అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రరాజ్యంలో సైతం తెలుగువాడిదే ప్రథమస్థానం

● వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ సంతోషం



ఫ్లోరిడా (చైతన్యరథం) నవంబరు 01: అమెరికా లాంటి అగ్రరాజ్యంలో మన తెలుగు వారు ఐటి రంగంలోనూ మరియు ఇతర వ్యాపార రంగాలలోనూ ప్రథమ స్థానంలో ఉండడం తెలుగుజాతికి గర్వకారణమని, నాటి చంద్రబాబు కృషి ఫలితమే లక్షలాది యువత ఉన్నత చదువులు చదివి ప్రపంచ వ్యాప్తంగా ఐటి రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. గత ఆదివారం అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రంలో, ఓర్లండో సిటిలో మూడు రోజులు పాటు జరిగిన "ఐటి సర్వ్... సైనర్జీ" నేషనల్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బీ పాల్గొన్నారు. మూడు రోజులపాటు భారీ ఎత్తున జరిగిన ఈ కాన్ఫరెన్స్లో సుమారు 1500 మంది తెలుగువారు పాల్గొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ ఐటి కంపెనీల మరియు వివిధ వ్యాపార రంగాలకు చెందిన అధినేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రపంచంలోనే అగ్రరాజ్యమైన అమెరికా దేశంలో మన తెలుగువారు సుమారు 30 వేల ఐటీ కంపెనీలను స్థాపించడం, అలాగే అమెరికా దేశస్తులలో తలసరి సగటు ఆదాయంలో మన తెలుగువారే ప్రథమ స్థానంలో ఉండడాన్ని చూసి సాటి తెలుగువాడిగా గర్విస్తున్నానని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సహజంగా మన తెలుగువారిలో ఉండే తెలివితేటలు, కృషి పట్టుదల, కష్టపడే మనస్తత్వంతో అనేక విజయాలు సాధించగలిగారని అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తితో అమెరికాలోని రాజకీయ రంగంలో కూడా మన తెలుగు వారు పట్టు సాధించాలని రాజేంద్ర ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఐటి మరియు వ్యాపార రంగాలతో పాటుగా ఇటీవల వ్యవసాయం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలలోనూ మన తెలుగు వారు ప్రవేశించి ఘన విజయాలు సాధించడం తెలుగు జాతికి గర్వ కారణం అని, ఇదే స్ఫూర్తితో అమెరికాలో ఉన్న మన తెలుగువారంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకొని, భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలు సాధించి భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తానా మాజీ అధ్యక్షులు జయ తాళ్లూరి, తానా మాజీ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, తానా ప్రెసిడెంట్గా ఎలెక్ట్ అయిన నిరంజన్ శృంగవరపు, తానా ట్రెజరర్ రవి పొట్లూరి, నాట్స్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, ప్రముఖ పారిశ్రామికవేత్త బొబ్బా రామ్, ఎన్నారై టిడిపి లీడర్స్ రవి మందలపు, ప్రశాంత్ పిన్నమనేని, శ్రీనాథ్ రావుల, ప్రసాద్ ఆకినేని, విజయ్, వెనిగళ్ల రవి, హరీష్ కోయ, శ్రీనివాస్ తాతినేని, కెనడా దేశం నుంచి అనిల్ అనేకమంది ప్రముఖ ఐటీ కంపెనీలకు మరియు వివిధ వ్యాపార రంగాలకు చెందిన కంపెనీల అధిపతులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని కచ్చితంగా గెలిపించాలి

● శ్రేణులకు జితేంద్రగౌడ్ సూచన

గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 01: వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆర్. జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం గుంతకల్లు పట్టణం 1,2,19 వార్డులలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ ఎమ్మెల్సీ ఓటు యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ పట్టభద్రులు అందరు కచ్చితంగా ఓటు నమోదు చేసుకోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కచ్చితంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీనాథ్ గౌడ్, ఆర్. పవన్ కుమార్ గౌడ్, ముక్కన్నగారి రామాంజనేయులు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కేశప్ప, బండారు రామన్న చౌదరి, గుణశేఖర్, సాయి, నందీశ్వర్, జింకల జగన్నాథ్, హనుమంతు, కృపాకర్, ఫజులు, అంజలి, గిడ్డయ్య, పాల సుధాకర్, శ్రీరాములు,



భగవంతప్ప, వాల్మీకి లక్ష్మీనారాయణ, అనిల్ కుమార్ యాదవ్, శాంత, కుళ్లాయ్యప్ప, నారాయణ, ఉడదాల శివ, గౌతమ్, నవీన్, ప్రభాకర్, బలరాం, గుమ్మనూరు కృష్ణ, గుమ్మనూరు భాస్కర్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పోరాట ఫలితమే ఏపీ ఆవిర్భవం

● చినరాజప్ప ఘన నివాళులు



పెద్దాపురం (చైతన్యరథం) నవంబరు 01: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మరం సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని చినరాజప్ప ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలం, అనేకమంది పోరాటాల ఫలితంతో ఆవిర్భవించిన ఏపి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు మరియు కార్యకర్తలకు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళు లర్పించారు.

# పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోతారు

● జగ్గయ్యపేటలో టీడీపీ శ్రేణుల నివాళులు



జగ్గయ్యపేట (చైతన్యరథం)నవంబరు 01: జగ్గయ్యపేట పట్టణంలో పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక జమ్మి చెట్టు సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించారని అన్నారు. మహాపురుషుడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, నూకల కుమార్ రాజా, దూళిపాల లక్ష్మణరావు, సామినేని మనోహర్, మారేపల్లి సౌరి, మరి శ్రీనివాసరావు (కారం శీను) కాటగాని స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



గుంటూరు (చైతన్యరథం) నవంబరు 01: పొట్టి శ్రీరాములు లాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని, అలాంటి నేతల ప్రాణ త్యాగంతో ఏర్పడిన రాష్ట్రమే ఆంధ్రప్రదేశ్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గుంటూరులో హిందూ కాలేజీ వద్ద అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కాపులకు జగన్‌రెడ్డి ఏం చేశారో చెప్పగలరా?

- పదవుల కోసం కాపు నేతలు జగన్‌రెడ్డికి భజన చేయడానికి సిగ్గులేదా?



అవనిగడ్డ (చైతన్యరథం) నవంబరు 01: రాజకీయ లబ్ది కోసం కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కుట్రలు చేస్తున్నారని, అటువంటి దుర్మార్గమైన ముఖ్యమంత్రిని వైసీపీలోని కాపు నేతలు వెనకేసుకుని రావడం, పొగడ్తలతో ముంచెత్తుతూ భజన చేయడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ నేత మెండు లక్ష్మణరావు అన్నారు. వైసీపీలోని కాపు నేతలందరూ జగన్‌రెడ్డికి ఊడిగం చేయకుండా మూడున్నరేళ్ళ పాలనలో కాపులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు నియోజకవర్గంలో కాపుల సంక్షేమాన్ని వదిలేసి, జగన్ రెడ్డికి భజన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ మధ్య కాలంలో ఏ మీటింగ్‌లో చూసినా కాపుల గురించి, టీడీపీ జనసేన పార్టీల పొత్తుల గురించి, దివంగత నేత వంగవీటి రంగా గురించి మాట్లాడుతున్నారని, ఒకపక్క కాపులకు ద్రోహం చేస్తూ, మరోపక్క కాపుల సంక్షేమం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. మండలి బుద్ధప్రసాద్ హయాంలో కాపుల సంక్షేమం కోసం అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి, నాగాయలంక మండలాలలో కాపు కళ్యాణ మండపాలు నిర్మించాలని 2018లో ఒక్కొక్క మండపానికి 50 లక్షల చొప్పున 2 కోట్లను మంజూరు చేయించగా, గడిచిన మూడున్నారేళ్లుగా వాటి గురించి పట్టించుకోకపోగా, ఆ నిధులు వెనక్కు వెళ్లిపోయేలా చేసిన ఘనత అధికార పార్టీ నాయకులకు దక్కుతుందన్నారు. ఘంటసాల మండలం పూషడం, శ్రీకాకుళం గ్రామాలలో, చల్లపల్లి మండలం చల్లపల్లిలోనూ, మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామంలోనూ కాపు కమ్యూనిటీ భవనాల కోసం మండలి బుద్ధప్రసాద్ ఎంతగానో కృషి చేశారని, వైసీపీ ప్రభుత్వం వీటిని కూడా తొక్కిపెట్టిందని అన్నారు. కాపుల సంక్షేమం తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే జరుగుతుందని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో వెనుకబడి ఉన్న కాపు సామాజికవర్గాన్ని ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ కాపులకు 5% రిజర్వేషన్ కేటాయిస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే కుట్రపూరితంగా ఆ రిజర్వేషన్లు తొలగించిన ఘనత జగన్‌కి దక్కుతుందన్నారు. కాపులకు ఏటా 2 వేల కోట్లను కేటాయిస్తామని చెప్పన్నారని, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, భావదేవరపల్లి గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, మాదివాడ అర్జునరావు, మత్రిపాలెం బూత్ కన్వీనర్ బండ్రెడ్డి శ్రీనివాసరావు, బర్రంకుల పీఏసీ మాజీ అధ్యక్షుడు కమతం నాంచారయ్య, తెలుగు దేశం పార్టీ నాయకులు కూరాకు ప్రసాద్,మత్రిపాలెం క్లస్టర్ కో ఆర్డినేటర్ మద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడమే రమా చారిటబుల్ ట్రస్ట్

- పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం)నవంబరు 01: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో స్ఫూర్తి పొందిన మేం ఇప్పటి వరకు ఎంతో మంది పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రమా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, టీడీపీ నేత దేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఎదుట సోమవారం 100 మంది వృద్ధులకు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృద్ధులు, పేదల్ని సమాజంలో గౌరవప్రదంగా చూడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడమే రమా చారిటబుల్ ట్రస్టు లక్ష్యమన్న ఆయన... రోజురోజుకి చలి తీవ్రత పెరుగుతున్నందున దుప్పట్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులతో పాటు పెద్దలను గౌరవించినప్పుడే మనిషిలో నైతిక విలువలు వెల్లడవుతాయన్నారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలామ్, మదర్ థెరిస్సాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# టీడీపీ అభ్యర్థిని గెలిపించాలి



తంబళ్లపల్లె (చైతన్యరథం) నవంబరు 01: రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు శంకర్‌యాదవ్ శ్రేణులకు సూచించారు. కురబలకోట మండలం అంగల్లు నందు పట్టభద్రుల ఆన్‌లైన్ ఓటింగ్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పట్టభద్రులందరూ ఓట్ నమోదు చేసుకొని ప్రజల పక్షాన మాట్లాడే కంచర్ల శ్రీకాంత్ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ భాషా, కురబలకోట మండల తెలుగు యువత అధ్యక్షుడు పి వెంకట శివ,మండల ప్రధాన కార్యదర్శి బీవీ రమణ, తెలుగు యువత నియోజక వర్గం సోషియల్ మీడియా కోఆర్డినేటర్ నాగరాజు రెడ్డి,బావన పల్లి వెంకటరమణా, గోవర్ధన్ రెడ్డి, మనోహర్,నార్ల పల్లి రెడ్డెప్పా, తదితరులు పాల్గొని పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

# ప్రాణత్యాగ ఫలితమే రాష్ట్ర అవతరణ దినోత్సవం

- పొట్టి శ్రీరాములకు నివాళులర్పించిన బొబ్బిలి చిరంజీవులు



పార్వతీపురం (చైతన్యరథం) నవంబరు 01: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పార్వతీపురం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శ్రేణులు నివాళులర్పించారు. పార్వతీపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, పార్వతీపురం మున్సిపాలిటీ అధ్యక్షులు రవి, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు. అమరజీవి తన ప్రాణత్యాగ ఫలితమే నేటి ఈ ఆంధ్రప్రదేశ్ అని వారు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాముల పోరాట తీరును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# ఓటర్ అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**● చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సుగుణమ్మ**



**తిరుపతి (చైతన్యరథం) నవంబరు 01:** రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ శ్రేణులకు సూచించారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో జరుగుతున్న అవకతవకల గురించి చర్చించారు. అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ కలిసి అవకతవకలపై వినతిపత్రం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించారు. ఈఆర్‌వో ఆదేశాల ప్రకారం, డిఎల్‌ఓలు ఓటర్ ఇంటికి వెళ్లి వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. కానీ మన జిల్లాలో కొందరు తాసిల్దార్ మరియు బీఎల్‌వోలు వీఆర్‌వో నిర్ణయాలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలతో ముందుకు వెళుతున్నారు. దీని మూలంగా ఓటర్లు కొత్త సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కొందరు బీఎల్‌వోలు మాకు తాసిల్దారు ఆదేశాలు అంటూ సర్టిఫికెట్‌తో పాటు ఆధారం ఓటర్ కార్డు మీద కూడా గెజిటెడ్ ఆఫీసర్ సంతకం కావాలి అంటున్నారు. కొందరు బీఎల్‌వో వాళ్ళు ఏకంగా అన్ని డాక్యుమెంట్ తీసుకొని మా ఆఫీస్‌కి రండి అని ఆదేశాలు ఇస్తున్నారు. సహజంగా ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులు ఎక్కువమంది వివిధ రకాల ఉద్యోగాలు చేస్తూ, పనివేళల యందు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండటం కష్టతరం. వారి ఇంటి వద్ద లేని సమయంలో బ్లాక్‌లు వెళ్లి అందుబాటులో లేరు అని రిపోర్ట్ ఇవ్వడం వలన పట్టభద్రులు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో బ్లాక్‌లు ఓటు వెరిఫికేషన్ ప్రక్రియలో వాలంటీర్ల సహాయ సహకారాలు తీసుకుంటున్నారు. దీనివలన నిజమైన పట్టభద్రులు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.

# రాష్ట్ర సాధన కోసం అమరుడైన పొట్టి శ్రీరాములు

**● కర్నూలులో టీడీపీ నేతల ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవం**



**కర్నూలు (చైతన్యరథం) నవంబరు 01:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మంగళవారం కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు కర్నూలులో నిర్వహించం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీ భరత్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర, పాతురాజు రవికుమార్, సోమిశెట్టి నృవీన్, పి.హనుమంతరావు చౌదరి, మంచాలకట్ట భాస్కర్ రెడ్డి, సన నరసిమ్హులు, రామాంజనెయులు, సముద్రాల స్రీధర్ మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రగుంట పాఠశాల స్థలాన్ని పరిరక్షించండి!

**● కుందుర్పి మండల టీడీపీ డిమాండ్!**



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 01:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడి సూచనలు మేరకు, కుందుర్పి మండల టీడీపీ నాయకులు , మంగళవారం నాడు స్థానిక తహసీల్దార్‌ను కలిశారు. కుందుర్పి మండలంలోని యర్రగుంట ఉన్నత పాఠశాల స్థలాన్ని కొంతమంది అన్యాక్రాంతం చేయ్యాలని ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

# దోచుకోవడం, దాచుకోవడమే జగన్‌రెడ్డి లక్ష్యం

**● జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు**



**వినుకొండ (చైతన్యరథం) నవంబరు 01:** జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ప్రశాంతంగా బతికే పరిస్థితులు లేవని, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పట్టణంలోని 30 వార్డులో పలు కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం విద్యుత్,ఆర్టీసీ,ఆస్తి పనులపై పేద ప్రజల నడ్డి ఎలా విరుస్తుందో ఇంటింటికి తిరిగి కరపత్రములు పంపిణీ చేస్తూ క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

**● నరసరావుపేటో నివాళుర్పించిన చదలవాడ**



**నరసరావుపేట (చైతన్యరథం) నవంబరు 1:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు మరియు టీడీపీ నాయకులు అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శివుని బొమ్మ సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర అవతరణకు ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం గొప్పదని,ఆయన్ను ప్రతి ఆంధ్రుడూ గుర్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. తెలుగు భాషను మాట్లాడేవారందరూ ఒక రాష్ట్రంలో ఉండాలన్న తలంపుతో పొట్టి శ్రీరాములు కొన ఊపిరి వరకూ పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వనమా సాంబశివరావు,అత్తులూరి సుబ్బారావు,గట్టువల్లి సత్యనారాయణ,కొత్తమసు మెహార్,శిఖకొల్లి సూర్యనారాయణ,గుర్రం సుబ్రహ్మణ్యం,దేసు శ్రీను,కోడూరి రాము,వనమా పవన్,కాకుమాను వెంకట్రావు, రంగనాయకులు,నాగవరపు ప్రసాద్,కాకుమాను శ్రీను మరియు ఆర్యవైశ్య ప్రముఖులు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవుల కోసం కాపులకు ద్రోహం చేస్తారా?

**టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరిప్రసాద్**



**కడప (చైతన్యరథం) నవంబరు01:** పదవుల కోసం పదవులను కాపాడుకోవడం కోసం కాపు జాతికి ద్రోహం చేస్తున్న వైసీపీలోని కాపు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కాపు కులాన్ని జగన్‌ుం తాకట్టు పెట్టారని అందుకే చంద్రబాబు పవన్‌లపై కారుకుతులు కుస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి. హరిప్రసాద్ మండిపడ్డారు. కాపు నేతల భేటీ అంటూ జగన్ ఫ్లెక్సీలు పెట్టి భజన చేస్తు తాబేదారులుగా మారారు. కాపులను మరోసారి వంచించేందుకే భేటీ నిర్వహించిందని హరి ప్రసాద్ దుయ్యబట్టారు కాపు, బలిజ, ఒంటరి, తేలగలను బీసీలో చేర్చేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా తీర్మానం చేసి కేంద్ర అనుమతి కోసం పంపారన్నారు. జగన్ పాలనలోకి రాగానే ఆ తీర్మానాన్ని రద్దుచేసి ఐదు శాతం రిజర్వేషన్లు గంగలో కలిపారని ఆరోపించారు. కాపు బలిజలకు ఆర్థికంగా ఆసరా కల్పించేందుకు చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే దాన్ని కూడా కాపుల ద్రోహి జగన్ రద్దు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు.

# టీడీపీపై అధికారపార్టీ కాపు నేతల అర్థరహిత వ్యాఖ్యలు

## ● పద్ధతి మార్చుకోవాలని జ్యోతుల నెహ్రూ సూచన




జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 01: సోమవారం రాజమండ్రి లో సమావేశం పెట్టి సమస్యలు పరిష్కరిస్తారని ఆశపడితే కేవలం కాపు సామాజిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడానికే వైసీపీ నేతలు పూనుకున్నట్లు ఉందని నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. కాపు సామాజిక వర్గానికి విలువ ఇవ్వలేదు.. ప్రణాళికా బద్ధంగా కాపులను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం దూరదృష్టకరం.చంద్రబాబు పై బురద చల్లేందుకు ప్రయత్నం చేశారు. గతించిన అంశాలు లెవనెత్తి అభాండాలు వేశారు.. బాధ్యత కలిగిన మంత్రులు, ప్రజాప్రతినిధులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చంద్రబాబు కాపులకు శత్రువుగా చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు నాటి ప్రభుత్వం లో కాపు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశారు. మిగిలిన సామాజిక వర్గాలకు అన్యాయం చేయకుండా కాపుల రిజర్వేషన్ అమలు చేసే అవకాశాలను పరిశీలించారు. కేంద్రం ఇచ్చిన 10శాతం ఈ బి సి రిజర్వేషన్లలో 5శాతం కాపులకు కేటాయించిన సంగతి మరిచారా.30సంవత్సరాలు క్రితం జరిగిన రంగా హత్య ఇప్పటికీ కాపులకు తో పాటు బడుగు బలహీన వర్గాల కు కూడా తీరని లోటు. ద్వంద్వ వైఖరిని, విధానాలను విడనాడాలి.ప్రజాస్వామ్యం లో పార్టీ పెట్టే హక్కు ప్రతిఒక్కరికి ఉంది..జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలు అవసరమా..ఇదో రకం రాజకీయ ఎత్తుగడ..నిన్నటి సమావేశం కాపు సామాజిక వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు. అసలు నిన్న సమావేశంలో ప్రగల్భాలు పలికిన నాయకులు కేవలం కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కనుకే ఈ స్థాయిలో ఉన్న విషయం మరువ కూడదు, కాపులను బిసిలో చేరుస్తానని చెప్పి రెండు సార్లు ఎన్నికల్లో గెలిచిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కూడా కాపు లకు చేసింది ఏమీ లేదని గుర్తు చేశారు. నాయకులు వాస్తవాలు చెప్పి కాపులకు లబ్ధి చేకూర్చండి, ప్రస్తుతం వైసీపీ నేతల వెన్నులో వనుకు పుట్టించే విషయం పవన్, చంద్రబాబు కలిసి ఎలక్షన్ కు వెళితే వారి భవిష్యత్తు కళ్ల ముందు కనబడటంతో వారు ఇటువంటి కులాల మధ్య చిచ్చు రగిలే సభ్యులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

# సొంత నిధులతో వర్లకుమార్ రాజా గ్రావెల్ రోడ్డు నిర్మాణం



పామర్రు (చైతన్యరథం) నవంబరు 01: పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామ శివారైన శివాపురం గ్రామం దళితవాడలో 2నెలల క్రితం తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలో పర్యటించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజాకు పలువురు తమకు సరైన రోడ్డు మార్గాం లేదని, పిల్లలు బడికి వెళ్లేందుకు, గృహ అవసరాల నిమిత్తం బయటకు వెళ్లే వారు బురదలో నడవాల్సిన దుస్తుతి వచ్చిందన్నారు. వెంటనే స్పందించిన కుమార్ రాజా విషయంపై సంబంధిత అధికారులతో ఫోన్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేశారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వర్ల కుమార్ రాజా ప్రోద్భలంతో టిడిపి మండల, గ్రామ నాయకులు సొంతంగా రూ.50 వేలతో తాత్కాలికంగ 150 మీటర్ల పొడువునా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.

ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా... లేకపోయినా ప్రజాపక్షాన నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చలసాని రమేష్, రాంబాబు, మాజీ ఎంపీపీ కాజ విజయలక్ష్మి, పార్లమెంట్ నాయకులు, నియోజకవర్గం నాయకులు, మండల నాయకులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నకిలి విత్తనాలతో నష్టపోయిన రైతాంగం

## ● రూ.20 వేలు చెల్లించాలని కలమల వెంకటరమణమూర్తి డిమాండ్



పాతపట్నం(చైతన్యరథం) నవంబరు 01: ప్రభుత్వం రైతులకు అందించిన నాశిరకమైన విత్తనాలు పంపిణీ చేయడంతో రైతులు త్రీవంగా నష్టపోయారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కలమల వెంకటరమణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో కుద్దిగాం పంచాయతి పరిధిలో గల వరి పంట పొలాల్ని ఆయన పరిశీలించారు. నికిలీ విత్తనాలతో పంటలు వేసి మోసపోయిన రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. నియోజికవర్గం వ్యాప్తంగా కొన్ని వందల ఎకరాలలో వరి పంట ఇదే సమస్యలు ఉన్నాయని, నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని రూ. 20వేలు చొప్పున ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం జెడ్పీటీసీ సభ్యులు పొగిరి బుచ్చిబాబ, జిల్లా రైతు అధ్యక్షులు ఒమ్మి ఆనందరావు, నియోజికవర్గ రైతు అద్యక్షులు గోళ్ళ సింహాచలం, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు పైలా లచ్చుమయ్య ఐదు మండలాల అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు సమన్వయ కమిటీ సభ్యులు ఉన్నారు.


# పేదలకు మెరుగైన సౌకర్యాలందించండి

## ● శాసనసభ్యులు గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం) నవంబర్ 01: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారంతా పేదవారని వారందరికీ కూడా మెరుగైన వైద్య సదుపాయాలను నిరంతరాయంగా అందించాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు 14వ డివిజన్ అంబేద్కర్ నగర్లో శాసనసభ్యులు గద్దె రామమోహన్ బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా పర్యటించి, స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక ప్రాథమిక కేంద్రంలో మందులు అందుబాటులో లేవని స్థానికులు తెలుపుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గద్దె రామమోహన్ సందర్శించి ఆరా తీశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా చంద్రబాబు నాయుడు గారు మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడ మెరుగైన వైద్య సదుపాయం అందేలాగ అనేక చర్యలు తీసుకున్నారని శాసనసభ్యులు గద్దెరామమోహన్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చంద్రబాబు టెలి మెడిసిన్ అనే విధానాన్ని కూడ ప్రవేశపెట్టారన్నారు. టెలి మెడిసిన్ విధానం ద్వారా రోగుల వైద్య రిపోర్టులు, వివిధ పరీక్షల నివేదికలను ఇతర ప్రదేశాలలో ఉండే నిపుణులైన వైద్యులకు పంపించి, వారి నుండి వైద్య సలహాలు తీసుకొని ఇక్కడి డాక్టర్లల్లో చికిత్స చేసే అధునాత విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థల నిర్వీర్యమైనట్లే వైద్య వ్యవస్థ కూడ నిర్లక్ష్యానికి గురైదందని, టెలిమెడిసెన్ విధానం కూడ అటకెక్కిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు నర్రా కిషోర్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కర్ణా కోటేశ్వరరావు, చెరుకూరి సాంబయ్య, రాధారపు యల్లబాబు, అన్నాబత్తుని అరవిందుకుమార్, దేవేంద్ర, నాజర్ వలి తదితరులు ఉన్నారు.


దక్షిణాఫ్రికా
Vs
సింగపూర్
3 రాజధానులు
ప్రపంచ శాంతి సూచిక 32 శాతం
95 శాతం
ప్రపంచ పోటీ సూచిక 60వ స్థానం
మొదటి స్థానం
ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఘోరం
రెండో స్థానం
నిరుద్యోగ రేటు 33.6%
<1% మాత్రమే
అత్యధిక నేరాలు మొదటి 5 స్థానాల్లో
113వ స్థానం
అవినీతి రహిత దేశాల్లో 85వ స్థానంలో
మొదటి 5 స్థానాల్లో
ప్రపంచ ఆవిష్కరణ సూచిక 61వ స్థానం
మొదటి స్థానం
మీరు ఎవరి వైపు?


చంద్రబాబు
రాయలసీమకు ఎవరేం చేశారు?
జగన్ రెడ్డి
Dixon
తిరుపతిలో డిక్సన్
పులివెందులకు కృష్ణా జలాలు
Reliance cancels proposed STB assembling unit at Tirupati in Andhra Pradesh
హంద్రీ నీవా, గాలేరు నగరి పనులు
చిత్తూరులో ఎలక్ట్రానిక్ హబ్, సీమలో ఆటోమొబైల్ హబ్
సీమలో సోలార్ హబ్
రెండు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లు
తిరుపతి నగర అభివృద్ధి, గరుడ వారధి
పులివెందులకు సాగు నీరు
ఓర్వకల్లు విమానాశ్రయం, మెగా సీడ్ పార్క్
దేశంలోనే అతి పెద్ద FDI కియా
కర్నూల్ సోలార్ పార్క్, ముచ్చుమర్రి ఎత్తిపోతల
పట్టిసీమ ద్వారా సీమకు నీరు
సీమలో 4 సెంట్రల్ యూనివర్సిటీలు
పెట్టుబడులు తరిమేశాడు
వర్షాలు పడినా సాగునీరు లేక
అటకెక్కిన ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు
సహజ వనరుల దోపిడీ
పెద్దిరెడ్డి అరాచకాలు
ఒక్క పరిశ్రమ లేదు
ఒక్క కొత్త ఉద్యోగం లేదు
బీసీలు, ఎస్సీలపై దాడులు